


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 25 డిసెంబర్ 2025

పేజీలు 15


ఇది అనంతలో సేవ ముసుగులో వ్యక్తి దందా

# దానం.. కామ్‌గా మేసేయ్ సాయి



సేవా ముసుగులో అక్రమార్జన

వసూళ్లకు కేరాఫ్‌గా ధర్మాస్పత్రిని అడ్డాగా

వాస్తవాలు బహిర్గతం చేస్తే తప్పుడు కేసులకు ముందడుగు

ట్రస్ట్ పేరుతో దర్జాగా విలాస జీవితం

మన పెద్దలు ఏనాడో చెప్పారు సాయం చేతుల్లో ఉండాలి మాటల్లో కాదని.. చేసే దానం సహాయం ఏదైనా సరే దానికి పబ్లిసిటీ అవసరం లేదంటారు. ఏదో ఆశించి స్వప్రయోజనం కోసం చేసే దానం ఏనాటికి దానం కాదని అది కేవలం స్వలాభం మాత్రమేనని అందు నుండి వచ్చే ఆ పాపం పక్కలోనే ఉంటుందని పలువురు ప్రముఖుల అభిప్రాయం.

అనంతపురం మేజర్ న్యూస్

## 365 రోజులు రోజుకో దానం ప్యాకేజ్


- సొంత పబ్లిసిటీకి ఓ అసిస్టెంట్ జీతం రూ. 20వేలు ఆ కెమెరా ఖరీదు రూ.4 లక్షల పై మాటే
- అనాధ శవం దొరికితే సోషల్ మీడియాలో పీక్ పబ్లిసిటీ
- గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి కూడా ట్రస్ట్‌కు విరాళాలు
- లక్ష్యంలో భాగమే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖుల వద్ద సేవ మార్కులు
- టచ్ చేసి చూస్తే రూ. 10కోట్ల మేర బినామీ ఆస్తుల అనుమానం?

03

26న దివ్యాంగులకు

# ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని దివ్యాంగుల (Persons with Disabilities) సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈనెల 26న ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగునని, ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం 10.00 గంటల నుంచి 01.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత విభాగాల అధికారులతో కలిసి నిర్వహించబడుతుందన్నారు. ఈ మేరకు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు అర్చనకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఇకపై ప్రతి నెల నాలుగవ శుక్రవారం ఈ ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తారని, జిల్లాలోని దివ్యాంగులు తమకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, పెన్షన్లు, పునరావాసం, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సహాయక పరికరాలు

మిగతా 2లో




# ఆసుపత్రిలో డిష్యుం డిష్యుం..

ఎక్స్ రే లో కొట్టుకున్న ఇద్దరు ఉద్యోగులు...

నువ్వెంత అంటే నువ్వెంత అంటూ బాహాబాహి..

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం...

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

08



# ఘనంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభినందన సభ

05



చేయి తడిపితే

# ట్రాన్స్ఫార్మర్ అవసరం లేదు..




ఏఈ ఏడి ఈడిఈల కనుషన్నలలో వ్యవహారం

తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విద్యుత్ శాఖ ఎస్ఈ

పేదలకు ఒక న్యాయం పెద్దలకు మరో న్యాయం

ఇది విద్యుత్ శాఖ పరిధిలోని వ్యవహారం

02

నగరం నడిబొడ్డున ఉన్న సంగమేశ్వర సర్కిల్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ కు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ను అందించకుండా ఏకంగా ఆరు మీటర్లను అందిం చారు. అదేవిధంగా టు మీటర్లతో పాటుగా సదరు అపార్ట్మెంట్ కు లిఫ్ట్ కూడా ఉండడంతో ఈ వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :

కౌన్సిల్ సమావేశానికి

# వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా?

రూ.16కోట్ల పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం..

దుర్గం అభివృద్ధికి బాటలు వేస్తాం

చైర్ పర్సన్ తలారి గౌతమి



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసిపి కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ అధ్యక్షతన కమిషనర్ వంశీ భార్గవ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ పట్టణాన్ని మోడల్ టౌన్ గా తీర్చేదిద్దే దిశగా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, వైసిపి కౌన్సిలర్లు గైర్హాజరు కావడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యే పట్టణ రూపు రేఖలు మార్చబోతున్నాడని, అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామన్నారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెట్టూర్ రోడ్డు లోని పాత

మిగతా 02

## రైలు కిందపడి గుర్తు తెలియని యువకుడు మృతి

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** నగరంలోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కిందపడి గుర్తు తెలియని యువకుడు మృతి



చెందినట్లు రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతుడు 20 నుంచి 25 సంవత్సరాల లోపు ఉంటాడని తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఆనవాళ్లు తమకు లభించలేదన్నారు. మృతుని వివరాలు తెలిస్తే తమకు సంప్రదించాలని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పలువురు ఐఆర్‌పిఎస్ అధికారులకు పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** భారతీయ రైల్వేలోని వివిధ జోన్ లలో పనిచేస్తున్న ఇండియన్ రైల్వే పర్సనల్ సర్వీసు (ఐ ఆర్ పి ఎస్) క్యాడర్ హోదాలోగల అధికారులకు కేంద్ర ప్రభుత్వం సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ (ఎస్ ఏ జి) పదోన్నతులు కల్పిస్తూ రైల్వేబోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం చెన్నైలోని సదరన్ రైల్వేలో పనిచేస్తున్న శిఖలాల్ ను ఎస్ ఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సదరన్ రైల్వేలోనే సర్దుబాటు చేశారు.ముంబై లోని సెంట్రల్ రైల్వే జోన్ లో పనిచేస్తున్న మనీష్ సింగ్ ను ఈస్టర్న్ రైల్వే కలకత్తాకు, సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న అభిషేక్ రాజన్ ను బరోడాలోని భారతీయ రైల్వే జాతీయ అకాడమీ (నాయర్)కు, జాబల్ పూర్ లోని వెస్ట్ సెంట్రల్ లో పనిచేస్తున్న శుబోధ్ విశ్వకర్మను ప్రయాగ రాజ్ (అలహాబాద్) లోని నార్త్ సెంట్రల్ రైల్వేకు, నైరుతి రైల్వేలో పనిచేస్తున్న డి.సువర్ణ దేశ్ పాండే నార్ధన్ రైల్వేకు ఆమేస్ధానంలో, దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న ఎం.బి.మురళీధర్ ను, జైపూర్ లోని నార్త్ వెస్టన్ రైల్వేలో పనిచేస్తున్న వైభవ్ చౌహాన్ ను పాటియాలా లోకోమోటివ్ వర్క్స్ లో నియమించారు. పదోన్నతులు పొందిన అధికారులకు ఎస్ ఏ జి హోదా 01-01-2026 నుంచి లేదా వారు చార్జ్ తీసుకున్న నాటి నుండి వర్తిస్తోందని రైల్వే బోర్డు తన ఆదేశాల్లో పేర్కొంది.

## అబ్జర్వర్ బోయ గణేష్‌ను సన్మానించిన వైసీపీ నాయకులు..



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్** :బ్రహ్మసముద్రం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బి'అబ్జర్వర్ గా'బి నియమించినబోయ గణేష్ కి సన్మానించిన వైఎస్ఆర్సిపి నాయకులు బి.కిక్కి హరి, షేక్షావలి, వైఎస్ఆర్సిపి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుభనపల్లి నాగరాజ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు నీరుగంటి మమతా సురేష్,వైసిపి యువనాయకుడు టైలర్ శీను, కటిక మనీ పాల్గొన్నారు.

## 26న దివ్యాంగులకు ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం

*(మొదటి పేజీ తరువాయి)*

తదితర అంశాలపై తమ వినతులను సమర్పించవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని దివ్యాంగుల ఫిర్యాదులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా దివ్యాంగుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## .క్రిస్మస్ కానుకగా అనాథ వృద్ధులకు నూతన దుస్తుల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు అనాథ వృద్ధులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని విట్టల్ రుక్మిణి అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు చీరలు, పంచె తన చేతులు మీదుగా అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు నిత్యం కూలి పనులకు వెళ్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో తన వంతు పేద ప్రజలకు సాయం అందిస్తూ సామాజిక సేవకు కృషి చేయడం హర్షనీయమని కొనియాడారు. ప్రతి ఏడాది క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అనాథ వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని ఆయనను అభినందించారు.

## చేయి తడిపితే ట్రాన్స్ఫార్మర్ అవసరం లేదు..

*(మొదటి పేజీ తరువాయి)*

ఇందులో విద్యుత్ శాఖకు సంబంధించిన ఏఈ ఏడిఈ మరియు డిఈల కనుసనలలో మొత్తం వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా తీర్చిదిద్దారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ శాఖ పరిధిలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు మరో న్యాయం అనే తీరుగా వ్యవహారం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా పేదలు కట్టుకునే ఇండ్ల నిర్మాణాలకు అత్యంత బలవంతంగా వారిపై చర్యలు చేపట్టి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి సదరు అపార్ట్మెంట్ కు 6 మీటర్లను అందించారని సొంత విద్యుత్ శాఖలోనే విమర్శలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై సదరు డి ఈ ని వివరణ కూడాగా ఆయన దీనికి సంబంధించి 25 వాట్ ల కంటే తక్కువగా ఉండడంతో వారికి డిపి లేకుండా అందించామని సమాధానం చెబుతున్నారు.

**మరి ఎస్ ఇ ఎందుకు సీరియస్ అయ్యారు**

పూర్తి నిబంధనల ప్రకారం ఏ వ్యవహారాన్ని నడిపినట్లయితే విద్యుత్ శాఖకు



సంబంధించిన ఎస్ ఈ సదరు విద్యుత్ శాఖకు సంబంధించిన ఏఈ ఏడిఈ డి ఈ లపై ఎందుకు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని ప్రశ్న పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతుంది. విద్యుత్ శాఖకు సంబంధించిన కొందరి అధికారుల తీరు తీవ్ర దుమారం రేపుతోంది.. ప్రస్తుతం నగరంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా కొనసాగుతోంది. భారీ ఎత్తున ముడుపులు తీసుకున్న సదరు అధికారులు ఈ వ్యవహారం బయటికి రాకుండా అత్యంత చాకచక్యంగా వ్యవహరించారని విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ' అనంత ' మీదుగా కాకినాడ-మైసూరు మధ్య ప్రత్యేక బై వీక్లీ ఎక్స్ ప్రెస్ ...



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం,కర్నూలుజిల్లాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ కాకినాడ టౌన్-మైసూరు-కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.కాకినాడ టౌన్ నుంచి మైసూరు వెళ్ళే నంబర్ 07033 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ జనవరి 16,19,23,26,30 తేదీల్లో సోమ,శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి ఉదయం 09:00 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు సాయంత్రం 04:00 గంటలకు మైసూరు చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో మైసూరు నుండి కాకినాడ టౌన్ వెళ్ళే నంబర్ 07034 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ మైసూరు నుండి జనవరి 17,20,24,27,31 తేదీల్లో మంగళ,శనివారాల్లో మైసూరు నుండి సాయంత్రం 05:20 గంటలకు బయలుదేరి కాకినాడ టౌన్ కు మరుసటి రోజు రాత్రి 11:00 గంటలకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ,సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్,తాండూరు, సేడం, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ,కెన్ గేరి, మాండ్యా స్టేషన్లలో నిలుస్తాయి.

## ఎర్రగుడి గ్రామంలో ముగిసిన శ్రీ మారెమ్మ ఊరిదేవర





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో బుధవారం శ్రీ మారెమ్మ ఊరిదేవర వైభవంగా ముగిసింది. గ్రామ దేవత శ్రీ మారెమ్మ కు మంగళవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం 11:50 అర్ధరాత్రి అమ్మవారికి దున్నపోతును బలి ఇచ్చారు. బుధవారం తెల్లవారుజామున భక్తులు, గ్రామ ప్రజలు పొట్టేలను మారెమ్మ దేవతకు బలి ఇచ్చి కోర్కెలు తీర్చుకున్నారు. వచ్చిన బంధువులు, భక్తులతో గ్రామ ప్రజలతో గ్రామం కిటకిటలాడింది. అలాగే గ్రామంలో వెలసిన దుకాణాలలో పిల్లలు, మహిళలు వస్తువులు కొనుగోలుతో గ్రామం రద్దీగా మారింది, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రాందాస్, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడే హిందూ సమ్మేళనం.. భారీగా ఏర్పాట్లు

**హిందూ సంఘాలుఈ సమ్మేళనానికి వేల సంఖ్యలో హాజరు కానున్న హిందువులు**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** భారత దేశానికి ఆత్మ హిందూధర్మం, హిం దూ సంస్కృతి అందుకే స్వామి వివేకానంద హిందువుగా జీవించు - హిందువునని గర్వించు అని ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925వ సంవత్సరం నుండి పనిచేస్తున్నది. ఈ 2025 సంవత్సరం నాటికి ఆర్ ఎస్ ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరములు పూర్తి చేసుకొన్న శుభ సందర్భంగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నిర్ణయించడమైనది. కుటుంబ వ్యవస్థ, దేవాలయ వ్యవస్థ సామాజిక సమర సతతో మనమంతా హిందువులం - బంధువులం అనే ఆత్మ విశ్వాసాన్ని నిర్మాణము చేయడమే హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం. అందరూ కుటుంబాలతో పాల్గొని హిందూ సమాజ ఐక్యతను ఈ ప్రపంచానికి చాటుదాం అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుత్తి ఆర్ఎస్ లో వెలసిన శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం బుధవారం కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా గురు స్వామి సుకుమార్, విరోజిరావు, మాణిక్య స్వామి ఆధ్వర్యంలో అర్చకులు సతీష్ స్వామి బాలాజీ స్వామి అయ్యప్ప స్వామి మాలాదారులు తెల్లవారుజామున గణపతి హోమం చేశారు. అయ్యప్ప స్వామికు అభిషేకం మహా మంగళ హారతితో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుత్తి రైల్వే స్టేషన్ వినాయకుని దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిచ్చి ఆలయంలో పూజలను చేపట్టారు. అంతేకాకుండా సాయంత్రం గుత్తి పురవీధుల్లో అయ్యప్ప స్వామి ఉత్సవ గ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా?

▸▸ మొదటి పేజీ తరువాయి





డంపింగ్ యార్డ్ స్థలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒకే చోట కూరగాయలు, పండ్లు, నాన్ వెజ్ విక్రయించే భారీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి కౌన్సిలింగ్ సమావేశంలో పలు తీర్మానాలు చేశామన్నారు. మున్సిపల్ పరిధిలోని కాంప్లెక్సు, నిర్మించడానికి రూ. 16కోట్లతో భారీనిధులతో పట్టణ అభివృద్ధికి బాటలు వేయడానికి శ్రీకారం చుట్టడం కొరకు కౌన్సిలింగ్ సమావేశంలో ఆమోదం తెలిపామని చైర్పర్సన్ పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు సౌకర్య రిత్య కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిమ్మప్ప, అచ్చువల్లి అనిత తిప్పేస్వామి, నూర్జహాన్, పిట్టి వెంకటేశులు, రాధిక రాజగో పాల్, బాలరాజేశ్వరి, అభిరామ్, అనసూయమ్మ, మహాలక్ష్మి వెంకటేష్ పాల్గొన్నారు.

## నింబగల్లు, రేణుమాకులపల్లిలో గ్రామసభలు లబ్ధిదారులకు ప్రాపర్టీ కార్డుల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని నింబగల్లు, రేణుమాకులపల్లి గ్రామపంచాయతీలో జిఎస్డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి బాల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం స్వామిత్వ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మా మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి అభ్యంతరాలను సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వారికి 9 ( 2 ) నోటీసులు, పి పి ఎం జారీచేసి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజల అభ్యంతరాలను స్వీకరించి వాటిని సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగన్న, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పుట్టప్ప స్వామి, సిద్ధప్ప, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ సహాయకులు అనిల్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహమ్మద్ భాష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దానం.. కామ్‌గా మేసేయ్ సాయియి !!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇదే కోవలో అనంతలో కొందరు సేవ ముసుగులో 365 రోజులు రోజుకో దానం ప్యాకేజీతో అటు సోషల్ మీడియా ఇటు మీడియాలోనూ ఫుల్ పబ్లిసిటీతో విజయో'త్సవంగా రూ. కోట్లు వెనకేసుకుంటున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అందులో ఒకరు ఈ కథనంలోని హెడ్డింగ్ లో తెలిపిన వ్యక్తిగా పలువురు పలు రకాలుగా అభివర్ణిస్తున్నారు. అన్నదానం ముసుగులో సేవ మాటలతో ప్రజల మనసులో స్థానం సంపాదించుకున్నామన్న ఆలోచనలో కొందరు నగరంలోని పలువురు ప్రముఖులను అధికారులను పాలకులను సైతం మోసం చేస్తూ అక్రమ సంపాదనే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలుస్తుంది. పై పైన చేస్తున్న ఆ సేవాదానానికి పలువురు నుండి రోజుకు రూ 20 వేల నుండి 30 వేల వరకు వస్తుందని ఆ దానాన్ని కూడా తనదైన స్టైల్ లో మేసేస్తూ సేవలోను కసాయిగా ఆ మంచి పేరును కాస్త అభాసుపాలు చేస్తున్నాడని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన చేస్తున్న ఆ కా " సేవాకు కార్యక్రమానికి మీడియా సోషల్ మీడియాలో సొంత డబ్బా కొట్టుకోవడం చూస్తుంటే ఆ సేవలోని అసలు పరమార్థం మరోలా పలువురికి గోచరిస్తున్నది.

**సేవకు అంత పబ్లిసిటీ అవసరమా?** ఆ ప్రభుత్వ ధర్మాస్పత్రితో పాటు పలుచోట్ల అన్నదానం చేసే సమయంలో అన్నదానం చేసే ప్రతి వ్యక్తితోను , అన్నాన్ని దానంగా స్వీకరించే వ్యక్తులతోనూ తన వ్యక్తిగత ఉద్యోగి అయిన ఫోటోగ్రాఫర్ తో ఫోటోలు తీయించుకొని మరీ పబ్లిసిటీ చేయించుకుంటూ ఉండటం, ఆ ఫోటోలు తీసే వ్యక్తికి జీతం రూపేణా రూ,20వేలు పై మాటే , ఆ కెమెరా విలువ కూడా రూ. 4 లక్షలు ఉండడం ఇక్కడ గమనార్హం. ఇదేకాక గుర్తు తెలియని శవాలు కనిపిస్తే వాటికి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నట్లుగా పిక్ స్టేజ్లో పబ్లిసిటీ చేయించుకోవడం చూస్తుంటే అందులోని ఆ దానం కామ్ గా మేసేలా వ్యవహారం జరుగుతున్నదన్నది స్పష్టంగా అర్థం అవుతుంది.

**ట్రస్టు ఏర్పాటుతో విరాళాల సేకరణ :** ఇదే కాక ఒక ట్రస్టును కూడా ఏర్పాటు చేసుకుని ఆ ట్రస్టుకు విరివిగా మన దేశంతో పాటు పలు విదేశాల నుండి కూడా విరాళాలు సేకరిస్తూ ఆ అక్రమ సంపాదనతో విలాస జీవితానికి బీజం వేసుకుంటున్నాడని తెలుస్తోంది. ఏడాది పొడుగునా రోజుకో దానం ప్యాకేజీ పేరుతో జన్మదినాలు, తద్దినాలు, బారసాలు వ్రతాలు అంటూ అన్నదానాలు పేరుతో ప్రజల నుండి నేరుగా ఖాతాలోకి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. సేవ పేరుతో జరుగుతున్న ఆ దందా వెనుక ఉన్న ఆ ఆ వ్యక్తి స్వలాభం విషయాలను మరో కథనంలో వివరిస్తాము. అంతకుముందు నిఘా అధికారులు ఇటువంటి వ్యక్తులపై చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా కాకుండా నిఘా వేసి మరి ముందుగానే కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురి అభిప్రాయం.

# హిందూ సమ్మేళనంకు కళ్యాణ్ స్వామికి ఆహ్వానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లులో నేడు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి బళ్లారి కళ్యాణ స్వామిని ఆహ్వానించిన హిందూ సమ్మేళన సమితి సభ్యులు కనేకల్ మండల కేంద్రంలోని గ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణమునందు గురువారం హిందూ సమ్మేళన సమితి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా కళ్యాణ స్వామీజీ ని ముఖ్య వక్తిగా మరియు లక్ష్మణ్ జి అధ్యక్షులు అయోధ్య రామి రెడ్డి వేదికను అలంకరించి హిందూ సమాజానికి వారి యొక్క సందేశాన్ని తెలియజేస్తారు. కావున మన కనేకల్ మండల ప్రాంతంలో గల హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ సకుటుంబ సపరివారంగా ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా హిందూ సమ్మేళనం సమితి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రామిరెడ్డి వేలూరు మరియప్ప హనుమాపురం జయరాం చౌదరి మాల్యం శరభన్నగూడ కనేకల్ ముత్తుస్వామి మరియు హిందూ సమితి సమ్మేళన సభ్యులు ఆహ్వానించారు.

# విద్యుత్ దీప కాంతులతో అలంకరించబడిన సీ అండ్ ఐజీ మిషన్ చర్చ్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముందుగా విద్యుత్ దీప కాంతులతో అలంకరించబడిన సీ అండ్ ఐజీ మీషన్ చర్చ్ ప్రతి సంవత్సరము క్రిస్మస్ వేడుకలు సందర్భంగా క్రిస్మస్ సోదరులు వేడుకలు ఘనంగా నిర్వహించుకుని భక్తిశ్రద్ధలతో ప్రార్థన గీతాలు చేసుకుని క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నేడు నిర్వహించుకున్నారు.

# నృత్య పోటీలలో ప్రతిభ కనబరిచిన జేఎన్టీయూఏ విద్యార్థిని కుమారి కొండేపూడి గీత ..



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కర్నూలు వారు డిశంబర్ 16, 17వ తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమము (ఉద్భవ్ 2025) లో జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐకి చెందిన నాలుగవ సంవత్సరపు ఫార్మా డీ చదువుతున్న విద్యార్థిని కుమారి కొండేపూడి గీత వివిధ నృత్య రీతులలో విజేతగా నిలిచారని ఓటిపిఆర్ఐ సంస్థ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కే. గీతను సంస్థ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపీనాథ్ ఓటిపిఆర్ఐ కళాశాల బృందం వారు ప్రత్యేకంగా అభినందించారు.

# తొలగిన ఎన్ హెచ్ 67 రహదారి ఇబ్బందులు

## ఆర్థిక మంత్రి కేశవ్ కృషితో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు చర్యలు



**విడపనకల్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం నుంచి గుత్తి వరకు విస్తరించి, ఎన్ హెచ్ 67 జాతీయ రహదారి పొడవునా తిష్ట వేసిన ఇబ్బందులు నేటితో తొలగిపోయాయి. బుధవారం జాతీయ రహదారికి ఇరువైపునా ఉన్న కంపచె ట్లు, ఇతరత్రా ఇక్కట్లను తొలగించేందుకు అధికారులు యుద్ధపాతిపదికన పనులు చేపట్టారు. స్థానిక తెదేపా నాయకులు, ప్రజలు మాట్లాడుతూ గత కొన్నేళ్ల కాలంగా జాతీయ రహదారి ఇరువైపులా దట్టమైన పొదలు, కంప చెట్లు వాహన రాకపోకులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. రహదారి మలుపుల వద్ద రాకపోకలు సాగించే వాహనాలు కనిపించకపోవ డంతో ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. సమస్యను తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు ఇరువైపులా ఉన్న అడ్డంకులను తొలగించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంబంధిత అధికారులు కంపచెట్లు తొలగింపు తో పాటు ప్రధాన కూడళ్ల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్థిక మంత్రి కేశవ్ అభివృద్ధిని మాటలతో కాకుండా క్షేత్రస్థాయిలో చేసి చూపిస్తున్నారని పలువురు ప్రశంసించారు. జాతీయ రహదారి అడ్డంకుల పనులను తొలగించడంలో మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు స్థానికులు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవాళి పాప పరిహారం కోసం ఏసుప్రభు ఈ లోకానికి వచ్చి.. రక్తాన్ని చిందించారని తెలిపారు. ప్రపంచానికి యేసు చూపిన శాంతి, ప్రేమ మార్గం అనుసరణీయమనీ తెలిపారు. యేసు కృప ఎల్లవేళలా జిల్లా, రాష్ట్ర, దేశంలోని ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని యేసయ్యను ప్రార్థిస్తున్నట్లు నెహెమ్యా నాగరాజు తెలియజేశారు.

# హిందువులంతా ఐక్యంగా ఉండాలి




**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి ఉప మండల కేంద్రంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో హిందూ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వాముల వారు సందేశమిస్తూ హిందూ బంధువులందరం ఐకమత్యంగా ఉండాలని తద్వారా హిందూ ధర్మ పరిరక్షణ జరగాలని సూచించారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడటం కోసం, దేశంలోని పౌరులను దేశభక్తులుగా తీర్చిదిద్దడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. ప్రధాన వక్తగా హాజరైన జిల్లా బౌద్ధిక్ ప్రముఖ సి నరేష్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ మనదైన ఆహారపు అలవాట్లను, వేషధారణను, సంస్కృతి సాంప్రదాయాలను, పౌర విధులను పాటిస్తూ పర్యావరణాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత మన హిందూ బంధువులపై ఆధారపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వక్త రత్నమ్మ , జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ నరేష్ , అనంత గ్రామీణ ఖండ కార్యవాహ జుటూరు రమేష్ , సంఘం డైరీ జోనల్ మేనేజర్ రావి బాలాజి పాల్గొన్నారు.

# క్రీడలలో సత్తా చాటుతున్న యాడికి క్రీడాకారుడు

**యాడికి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న యాడికి గ్రామానికి చెందిన తెల్లాకుల కేశవ కుమారుడు తెల్లాకులా నరేష్ జిల్లాస్థాయిలో వివిధ క్రీడలలో ప్రతిభ చాటాడు. పరుగు 100మీటర్స్ పరుగు పందెంలో 11.91 సెకండ్స్ కాలం, లాంగ్ జంప్ 5.5 మీటర్స్, త్రో బాల్ జంప్ 11.5 సాధించి తన సత్తా చాటాడు. ఈ విశేష ప్రతిభను చాటిన క్రీడాకారునికి కళాశాల అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# మండల అధికారులకు ఘనంగా సన్మానం....




**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా తహసి ల్దార్ సి మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్ లను క్రిస్టియన్స్ లు బుధవారం ఘనంగా సన్మానించారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందుగానే క్రిస్టియన్స్ లు చర్చిలో మండల అధికారులను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశా రు. క్రిస్మస్ పండగ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాగునీటికి పైప్ లైన్ ఏర్పాటు చేసిన సర్పంచ్ మల్లెల వనిత మల్లి

**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలంలో కోనాపురం గ్రామంలో హరిజన కాలనీ నందు 10ఇళ్లకు తాగునీటికి ఇబ్బంది ఉందని కొత్తగా పైప్ లైన్ కావాలని స్థానిక సర్పంచ్ మల్లెల వనిత మల్లి దృష్టికి వచ్చిన వెంటనే కొత్త పైప్ లైన్ పనులు మొదలుపెట్టడం జరిగింది. అదేవిధంగా గ్రామాభివృద్ధి కొరకు ఎల్లు వేలలా మీకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత మల్లి, నాయకులు సిద్దలింగ, హలిష్, పగపుడు నాగరాజు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు మహా గొప్ప త్యాగమూర్తి...

## - ఆయన చూపిన మార్గంలో పయనించాలి: - వి.ఆర్ రామిరెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** యేసుక్రీస్తు మహా గొప్ప త్యాగమూర్తి. ఆయన చూపిన మార్గంలో పయనించాలని తోటి వారికి సాయం చేయడం అలవాటుగా చేసుకోవా తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త వి. ఆర్ రామిరెడ్డి పేర్కొన్నారు. యేసుక్రీస్తు జన్మదిన పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ ఆయురారోగ్య, ఐశ్వర్య, కీర్తి ప్రతిష్టలతో వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయినా తన నివాసంలో బుధవారం మాట్లాడుతూ అందరము ఆత్మబంధువులమే అన్నారు. సమాజాన్ని కులాల వారిగా విడగొట్టడం వల్ల సమిష్టి ప్రగతికి బదులు సామాజిక అశాంతి, (వర్ణ) కులాల విభేదాలు పెరిగిపోతున్నాయి. కాబట్టి కుల రహిత సమాజం ఆవిర్భవించాలంటే ఒక్క యువత వల్లే సాధ్యమవుతుంది అన్నారు. కేంద్రం చేపట్టిన జన గణనతో పాటు నిరుపేదల గణన కూడా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పేదరిక నిర్మూలన కేవలం రాజకీయ వేదికల మీద వినబడుతుందే తప్ప పేదల నిజ జీవితంలో ఏమాత్రం మార్పు జరగడం లేదు అని అన్నారు.

# ఆస్తుల కోసం.. కొడవళ్లతో దాడి..



**గుత్తి, మేజర్ న్యూస్ :** గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్న ఆస్తి తగాదాల్లో సుబ్బారెడ్డిని హతమార్చేందుకు సమీప బంధువులు వేట కొడవళ్లతో దాడి చేసినట్లు బాధితుడు బుధవారం విలేకరులకు తెలిపారు. మండల పరిధిలోని నేమతాబాద్ గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్నారు. గత కొద్దికాలంగా సుబ్బారెడ్డి ఆయన బంధువుల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నట్లు సమాచారం. కాగా సుబ్బారెడ్డి ఆస్తులను విక్రయాలు చేస్తున్నారని తెలిసిన బంధువులు జీర్ణించుకోలేక గత రెండు రోజులు క్రితం గుత్తి నుండి నెమతాబాద్ గ్రామానికి వెళ్తున్న సుబ్బారెడ్డి పై కొడవళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన సుబ్బారెడ్డి స్పృహలేక పడిపడంతో వారు వెళ్లిపోయారు. గమనించిన స్థానికులు సుబ్బారెడ్డిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై గుత్తి పోలీసులు సుబ్బారెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు. దాడి చేసిన వారిని పట్టుకుని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

# వైసీపీ నాయకుడిపై దాడి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు తేజ పై బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తేజ పరామర్శించారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ ఎంపీ

### ప్రపంచ మానవాళికి శాంతి దూత ఏసుప్రభు...



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ సోదరులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగాయ్య మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి శాంతి దూత ఏసుప్రభు అని, ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని మాజీ ఎంపీ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మనల్ని సన్మార్గంలో నడిచేలా, చేస్తాయని ఏసు నామం తో సమాజంలో చెడును పక్కనపెట్టి మంచిని పొందవచ్చని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొని, ప్రజలందరూ శాంతియుతంగా క్రిస్మస్ జరుపుకోవాలని, క్రిస్మస్ సోదరులకు మాజీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.

## కనకదాస సర్కిల్ అభివృద్ధి గురించి ఎవరికి అనుమానం వద్దు : కురుబ సంఘం స్టేట్ డైరెక్టర్



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సురేంద్రబాబు భక్త కనకదాసు ఆశీర్వాదంతో కనకదాసు సర్కిల్ ను అభివృద్ధి చేస్తారు. అందులో ఎటువంటి అనుమానం లేదు. ఎమ్మెల్యే మాట ఇచ్చారంటే చేసి చూపిస్తారు. రాజకీయ వర్ధిలకు రాజకీయ నాయకులకు గాని తగ్గేటువంటి వ్యక్తి కాదు ఆయన ప్రజలకు మంచి జరుగుతుందంటే ఒక మెట్టు దిగడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేటువంటి వ్యక్తి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎలాంటి అపోహలు నమ్మొద్దని ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం స్టేట్ డైరెక్టర్ నీలస్వామి కుల సంఘాల నాయకులకు, కులస్తులకు తెలియజేశారు.ం

## వైభవంగా పెద్దమ్మతల్లి జాతర...

### ప్రత్యేక పూజల్లో గుమ్మనూరు కుటుంబం..



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లచ్చాని పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర బుధవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో తెల్లవారు జామున పెద్దమ్మ తల్లి ఆలయంలో ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు గ్రామానికి విచ్చేశారు. వారికి గ్రామ నాయకులు పూలమాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్, బద్రివల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీన రమేష్, సర్పంచ్ లింగమయ్య, మాజీ సర్పంచ్ తిరుపాల్, గ్రామ నాయకులు రామాంజనేయులు, రామ్మూర్తి, రమేష్, మస్తాన్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుత్తి సీఐ రామారావు, ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు.

## అంగన్‌వాడి ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

### కనేకల్ ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి...



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడి ఉద్యోగులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కనేకల్ ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి, దర్గా హోన్నూర్ క్లస్టర్ సూపర్వైజర్ తిరుపాల్ బాయి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలోని ఐదు హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. బొమ్మనహాల్ మండలం పరిధిలోని శ్రీధర గట్ట, సింగేపల్లి, గేనిగెర అంగన్వాడి కేంద్రాలకు ఓసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. కనేకల్ మండలం పరిధిలోని తుమ్మిగనూరు, కనేకల్ ఆరవ సెంటర్ లకు హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని ఓసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు కులము, నివాసము, 10వ తరగతి మార్కులు లిస్టు, ఆధార్ కార్డు, వికలాంగులు అయితే వికలాంగుల సర్టిఫికెట్ జత చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 31వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.







## చెత్తమయంగా ఆసుపత్రి

### పట్టించుకోని అధికారులు .....

### చోద్యం చూస్తున్న అంశంపై పలు అనుమానాలు .....

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజనసుపత్రి అత్యంత చత్తమయంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం మొత్తం చెత్తకు నిలయంగా మారుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకు ప్రధాన కారణం నూతనంగా ఆసుపత్రిలో శానిటేషన్ కాంట్రాక్ట్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలకు మామూలు లను ఎరవేశారని దీంతో వారి నోట్లు మూసుకుపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా ప్రాంగణంలో నెలకొని ఉన్న చెత్తను తీయకపోయినా కనీసం పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాలను వదలడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయా విభాగాలలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్న వారు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన విభాగాలలో అత్యంత దుర్వాసన వెదజల్లుతోందని రోగులు వారి సహాయకులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడ వేస్తున్న అధికారులత మాత్రం ఏ మాత్రం బాధ్యతను మరచి వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.



## ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు

### రెండు రోజులకే తెరుచుకున్న కల్తీకల్లు దుకాణాలు

### నిదరోతున్న కణేకల్లు ఎక్సైజ్ అధికారులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సుమారు 15 కల్లుదుకాణాలు ఉన్నాయి. నియోజకవర్గంలో కల్తీకల్లు ఎక్కువైందని, దీనివల్ల యువకులు, ముఖ్యంగా కార్మికులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు కల్తీకల్లు తాగుడుకు బానిసలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, కల్తీకల్లు బారిన పడకుండా నిరుపేదల ప్రాణాలను కాపాడాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు ఉద్యమిస్తున్నారు. కల్తీకల్లు వల్ల జరుగుతున్న పరిణామాలు, కర్నాటక ఎమ్మెల్యే అసెంబ్లీలో స్పందించిన అంశాలపై చిందునూరు నాగరాజు జిల్లా, రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగా గత మూడు రోజుల క్రితం జిల్లా ఎక్సైజ్ అధికారులు కణేకల్లు, రాయదుర్గం ఎక్సైజ్ పరిధిలో గల కల్తీకల్లు షాపులను మూయించారు. అధికారులు స్పందించి కల్లు. దుకాణాలను బంద్ చేయించడంతో బీఎస్బీ నాయకుడు చిందునూరు నాగరాజు ఎక్సైజ్ ఉన్నతాధికారులతో పాటు రాయదుర్గం, కణేకల్లు ఎక్సైజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే రెండు రోజులు ( సోమ, మంగళవారం) కల్లుదుకాణాలను బంద్ చేయించిన కణేకల్లు ఎక్సైజ్ అధికారులు బుధవారానికే ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేశారు. నామ్కే వాస్తే రెండు రోజులు బంద్ చేశాము కదా, ఇక జిల్లా అధికారులు ఇటువైపు రారు అనుకుని బుధవారం కల్లు దుకాణాలను తెరిపించారు. ఇది తెలిసిన బీఎస్సీ నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తెరుచుకున్న కల్లు దుకాణాల ఫోటోలు తీసి, సోషియల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఎక్సైజ్ అధికారుల భాగోతం బహిర్గతం అయింది. లోగుట్టు ఒప్పందం ఏమి జరిగిందో... ఏమో తెలియదు గాని వారి కనుసన్నల్లోనే షాపులు తెరుచుకున్నట్లు బీఎస్పీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కణేకల్లు ఎక్సైజ్ ఎస్ఐ షేక్షావలి ని వివరణ కోరగా లైసెన్స్ షాపులు మొత్తం 15లో 13 మాత్రమే బుధవారం తెరిచారు. లైసెన్స్ పొందిన వాటిని బంద్ చేయడానికి లేదు అంటూ కల్లు వ్యాపారులకు వత్తాను పలకడం శోచనీయం.





### ఎక్సైజ్ అధికారులు పనితీరు హాస్యాస్పదం

**- చిందనూరు నాగరాజు, బీఎస్సీ రాష్ట్ర కార్యదర్శి**

కల్తీకల్లు అమ్ముతున్నారు మొర్రో అని అటు కర్నాటకలో నందూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ, ఇటు బీఎస్సీ తరుపున మేము చెబుతున్నాం. ఇదే విషయాలను రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులైతే స్పందించారు. మామూళ్లకు అలవాటు పడిన కణేకల్లు ఎక్సైజ్ అధికారులు మాత్రం రెండు రోజులు షాపులు బంద్‌చేసేటప్పటికీ కల్లు వ్యాపారులకన్నా, ఎక్సైజ్ అధికారులకు బాధ ఎక్కువైనట్లు దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. స్థానిక ఎక్సైజ్ అధికారులకు సామాన్య ప్రజల ప్రాణాల కంటే , కల్లు వ్యాపారులు ఇచ్చే లంచాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని దీన్ని బట్టి తెలుస్తోంది. "కల్తీ " మామూళ్ల మత్తులో నిదరోతున్న ఎక్సైజ్ అధికారులు కల్తీకల్లు వ్యాపారులకు వంత పాడడం మానుకోకపోతే... బీఎస్పీ ఉద్యమబాట పడుతుంది.

## త్యాగానికి ప్రతీక క్రిస్మస్ పండుగ...

### నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు, క్రిస్మస్ సోదరులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... కరుణ త్యాగానికి ప్రతిక క్రిస్మస్ పండుగ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశ్వ మానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణ మయుడు, ఏసుప్రభు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీస్తు జననం శాంతికి సంకేతం అని, తన జీవితం, మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసుప్రభువు చూపారని , సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడిచే విధంగా ఏసుప్రభు బోధనలు ఉన్నాయని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఏసు నామ జన్మదినం సర్వమానవాళికి పవిత్ర దినమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు.

## నేడే బెలుగుప్పలో హిందూ సమ్మేళనం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ పాఠశాల మైదానంలో గురువారం మధ్యాహ్నం 3గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పేర్కొన్నారు. భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి అందుకే స్వామి వివేకానంద హిందువుగా జీవించు, హిందువుగా గర్వించు అని ప్రపంచానికి సాటి చెప్పారని, ఈ లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ 1925 నుండి పనిచేస్తుందని, నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం బెలుగుప్పలో జరిగే హిందూ సమ్మేళనం కు ముఖ్య అతిథులుగా కమలపాడు శ్రీ గురు సేవానంద స్వాములు, ప్రధానవక్తగా అనంతపురం విభాగ ప్రచారక్ లక్ష్మణ్ పాల్గొంటారు. కావున హిందూ కుటుంబ సభ్యులు పాల్గొని హిందూ సమాజ ఐక్యతను చాటుతూ కార్యక్రమం విజయవంతం చేద్దామని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పేర్కొన్నారు.

## ముస్తాబవుతున్న చర్చిలు..

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం పరిధిలోని బొమ్మనహాల్, ఉద్యహాల్, శ్రీధర్ గట్ట, గోవిందవాడ, గోనె హాల్, సింగేపల్లి తదితర గ్రామాలలో క్రిస్టియన్స్ చర్చలు క్రిస్టియన్స్ పండుగ సందర్భంగా ముస్తబ్ అయ్యాయి. చర్చలను సుందరంగా వివిధ రంగులతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గురువారం జరిగే క్రిస్మస్ పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, దుస్తులు పంపిణీ ఏర్పాటు పూర్తి చేస్తున్నారు. మండలం నుంచి వస్తున్న క్రిస్టియన్ ప్రార్థన మందిరంలో అన్ని ఏర్పాటు చేశారు.

# జిల్లా అభివృద్ధిలో పరిశ్రమల స్థాపన కీలకం

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధిలో పరిశ్రమలు స్థాపన ఎంతో కీలకమని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.పరిశ్రమల స్థాపన కోసం సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన అనుమతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించి, వాటికి సంబంధిత శాఖలు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సమావేశంలో కుదిరిన ఒప్పందాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 12 సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వీటి ద్వారా రూ.6,175 కోట్ల పెట్టుబడులతో 13,426 మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమలకు అవసరమైన 3,835 ఎకరాల భూమి కేటాయింపులు మరియు ఇతర అనుమతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న రాంప్ అవగాహన కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పీఎంఈజీపీ, విశ్వకర్మ కార్యక్రమాల అమలును పటిష్టంగా చేపట్టాలని సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఐడిపి పథకం కింద 10 యూనిట్లకు సంబంధించిన పెట్టుబడి రాయితీని వెంటనే మంజూరు చేయాలన్నారు. హిందూపురం పారిశ్రామిక వాడలో కాలుష్య నియంత్రణకు సంబంధించి తగిన చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని, జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమలను గుర్తించి తనిఖీలు నిర్వహించి మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యార్థులకు చదువుతో పాటు

# క్రీడలు అవసరం




**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ విజ్ఞాన్ సీబీ ఎస్ఈ పాఠశాలలో ఈనెల 23, 24 తేదీల లో విద్యార్థిని విద్యా ర్థులకు, సంవత్సరిక ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మస్తాన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల అవసరం. తద్వారా మానసిక వికాసం కలుగుతుందని, విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. సీబీఎస్ఈ పాఠశాలని బంధనలకు అనుగుణంగా ప్రతి ఏడాది ప్రణాళిక పరంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ ఫిలిప్ థామస్ తెలిపారు.విద్యార్థులకు అన్ని రకాల మాటలు పోటీలు ద్వారా చురుకుదనం పెరుగుతుందన్నారు. రెండు రోజులు జరిగిన ఈ ఆటల పోటీలకు ఎస్సై మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంతంలో సీబీఎస్ఈ పాఠశాల ఆహ్లాదకరవాతావరణం ఉండడంతో చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చదువుకునే వయసులో ప్రతి విద్యార్థి ఆటల, పోటీల్లో పాల్గొంటే భవిష్యత్తులో హుషారుగా ఉంటారని తద్వారా భవిష్యత్తులో ఉన్నత చదువులు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. అంత కుముందు బుధవారం ఎస్సై చేతుల మీదుగా మార్థాన్ స్పోర్ట్స్ ను ప్రారంభించారు. అలా గే బాలికలతో, కబడి ఆటలు ప్రారంభించి టాస్ను ఎగురువేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రియాజ్ బేగం, ఉపాధ్యా యులు, పిఈటి లు, విద్యార్థుల తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభినందన సభ

## - ఘనంగా స్వాగతం పలికిన తెదేపా నాయకులు కార్యకర్తలు





**మడకశిర, మేజర్ న్యూస్:** తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభినందన ర్యాలీని మడకశిర పట్టణంలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు.టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎన్నికైన సందర్భంగా మడకశిర పట్టణంలో వాల్మీకి సర్కిల్ వద్ద నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి ఘన స్వాగతం పలికారు, అనంతరం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుంచి భారీ బహిరంగ ర్యాలీలో నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి జేసీబీ లతో పూలవర్షం కురిపించి ,గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ బహిరంగ సభ ద్వారా తెలుపుతున్నానన్నారు. కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా పట్టణంలో 16 కోట్లకు నూతనంగా రోడ్డు నిర్మాణం, డిఫెన్స్ పరిశ్రమ, వక్క మార్కెట్, రాష్ట్రంలోనే అతి పెద్ద సోలార్ హబ్, నియోజకవర్గంలో తాగునీటి సమస్య, తీర్చడం, రైతుల దగ్గర లంచం లేకుండా ఉచితంగా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం, అన్ని పంచాయతీలలో సిసి రోడ్లు వేయడం,మొట్టమొదటిసారిగా చరిత్రలో నిలిచే పోయే విధంగా గుడిబండ అమరాపురం చెరువులకు కృష్ణ జలాలు నింపు కార్యక్రమం, ఉద్యోగ అవకాశాలు లేక కర్ణాటక ప్రాంతానికి వలస వెళ్లిన వలస కార్మికుల కోసం మడకశిర నియోజకవర్గంలోనే గార్మెంట్స్ నెలకొల్పడం జరిగిందన్నారు. అంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం పెనుగొండ నుంచి మడకశిరకు హంద్రీనీవా బైపాస్ కెనాల్, రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేయాల్సి ఉందన్నారు., మడకశిర పట్టణంలో గతంలో మీరు రెండు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ కా విభజిస్తే అందులో ఎస్సై పోస్టింగ్ లేకుంటే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిరకు ఎస్సై ని నియమించడం జరిగింది, భవిష్యత్తులో నియోజకవర్గంలో అవినీతి జరగకుండా పనిచేస్తాం, త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో 100% కూటమి అభ్యర్థులను గెలిపించి మడకశిర నియోజకవర్గంలో సత్యసాయి జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు, సత్యసాయి జిల్లాలో ఉన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీ అధినాయకత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మైనార్టీ డైరెక్టర్ భక్తార్ సాబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మిడియ కొఅడినేటర్ బ్యార్లపల్లి రవి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, జడ్పిటిసి సభ్యులు,అన్ని మండల సింగల్ విండో అధ్యక్షులు మండల కన్వీనర్లు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు కిట్లు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ ఎం.ఎస్ కిరణ్ చేతుల మీదుగా గోల్ షాట్ బాల్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. తమిళనాడు రాష్ట్రం లోని తిరుచ్చిలో ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు జరిగే ఫెడరేషన్ కప్ గోల్ షాట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొంటుందని ఆయన తెలిపారు. అందులో భాగంగా హరీష్ పాఠశాలలో కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేసి క్రీడాకారులకు కిట్లు అందజేసినట్లు పేర్కొన్నారు.క్రీడాకారులు క్రీడలో ప్రతిభ కనబరచి విజయంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భారతదేశం గోల్ షాట్ బాల్ జనరల్ సెక్రటరీలు రాజేంద్రనాథ్, మనోహర్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి ప్రసన్న కుమార్, జాయింట్ సెక్రటరీ రామాంజులు రెడ్డి, అసోసియేషన్ సభ్యులు జగదీష్ నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చిత్ర పటాన్ని సచివాలయ సిబ్బందికి అందజేసిన తెదేపా నాయకులు




**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని సచివాలయం -1 కార్యాలయానికి తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చిత్ర పటాన్ని సచివాలయం సిబ్బందికి బుధవారం నాయకులు అందజేశారు. డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మన్న మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ కార్యాలయాలకు ఎమ్మెల్యే చిత్రపటాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ల మంజూరెడ్డి, అరవింద్ బాబు, డీలర్ డి. శివా రెడ్డి, టీ.రామిరెడ్డి, కే కిరణ్ కుమార్, సచివాలయ సిబ్బంది మౌనిక, దస్తగిరి, ప్రజ్ఞ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభలపై అవగాహన సదస్సు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం లో ఎంపీడీవో మునెప్ప, ఏపీవో మధుసూదన్ ఆధ్వర్యంలో ఈనెల 26న ఎంపీడీవో ఆఫీస్ లో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపై మండల వ్యాప్తంగా ఉన్న 10 గ్రామ పంచాయతీల్లో సచివాలయం ఆఫీసులో గ్రామ సభలు నిర్వహిస్తారని ఎంపీడీవో తెలియజేశారు. ఈ గ్రామ సభలలో పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపాధి హామీమెట్లు, వెలుగు సంఘాల మహిళలు, వెలుగు సంఘ అధికారులు తప్పనిసరిగా గ్రామసభ అవగాహన సదస్సుకు హాజరు కావాలన్నారు.

## అటల్ బిహారి వాజ్పేయి ఒక అద్భుతమైన వ్యక్తి...

### చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీరాములు ఆకట్టుకున్న అటల్ చిత్రం



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు దివంగత భారత మాజీ ప్రధానమంత్రి, గొప్ప కవి, రచయిత మరియు అద్భుతమైన వక్త, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి నూట ఒకటవ జయంతి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రామగిరి మండలంలోని పేరూరు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు ఆయన ముఖ చిత్రాన్ని నీటి రంగులతో మనోహరంగా చిత్రీకరించారు. ఈ సందర్భంగా చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ మన దేశంలో వాజ్పేయి జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారని శ్రీరాములు తెలియజేశారు.

## సూర్య కిరణం "సూర్య" దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ చెన్నయ్య



**తలుపుల, మేజర్ న్యూస్:** నేటి సమకాలిక రాజకీయంలో ఎన్నో పత్రికలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ కాలగర్భంలో కలిసి పోతున్నాయి. అనంతపురం జిల్లా గడపలో ఉదయించిన సూర్య కిరణం లాంటి నేటి సూర్య దినపత్రిక తెలుగు దినపత్రిక తనదైన విలువలతో ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి మధ్య వారధిల నిష్పక్షకపాతంగా తన కంటూ ఓ ప్రత్యేకత చాటుకొంటోంది. బుధవారం తలుపుల పోలీస్ స్టేషన్ లో నేటి "సూర్య" దినపత్రిక క్యాలెండర్ ను ఎస్సై చెన్నయ్య ఆవిష్కరించారు. ఆపై సూర్య దినపత్రిక పట్ల ఎస్సై ప్రశంసల వర్షం కురిపించారు. కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణ హోమం : కొవ్వొత్తుల ర్యాలీ

**- నిరసిస్తూ ధర్మవరంలో భారీగా హాజరైన ప్రజలు**

**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హోమాన్ని నిరసిస్తూ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కాలేజీ సర్కిల్ నుంచి ప్రారంభమై కళా జ్యోతి సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి అంబేద్కర్ విగ్రహానికి చేరుకొని అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ హేతర దేశాలలో హిందువులపై పైశాచికంగా అనగదొక్కడంలో భాగంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేమమైన చర్య అన్నారు. బంగ్లాదేశ్ ను హిందూ యువకున్నీ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు పట్టుకొచ్చి బట్టలు లేకుండా ఊడదీయడమే కాకుండా ఆయనపై పెట్రోల్ పోసి తగలబెట్టి ఘోరంగా చంపేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెక్యులరిజం అనేది పేరుకు మాత్రమే ఉందని కొన్ని దేశాలకు




సెక్యులరిజం అర్థం కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ఐదారేళ్లుగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి మత వాదుల చేతిలో హిందువులు అనగదొక్కబడుతున్నారన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొనాలని ప్రతి ఒక్కరం ఐక్యంగా ఉంటూ ప్రజా స్వామ్య బద్ధంగానే ప్రతిఘటించి మనల్ని మనము కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్, విశ్వహిందూ పరిషత్, హిందూ సోదరులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలోపు
## కుల గణన నిర్వహించాలి

**- యాదవ సంఘం ప్రతినిధులు డిమాండ్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక ఎన్నికల లోపు కుల గణన నిర్వహించాలని యాదవ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని జయకృష్ణ స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యాదవ సంఘం ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాదవుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, కుల గణన అంశాలపై విస్తృతంగా చర్చ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలని, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం చేయాలని, గ్రామస్థాయి నుంచి చట్టసభల వరకు సమతుల్య అవకాశాలు కల్పించాలని, బీసీలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వివేక్ యాదవ్, యాదవ సాధికారిక అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ బిల్వంపల్లి కేశవ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బాల ఆంజనేయులు యాదవ్, నాగేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : విద్యార్థులు గణితం పై ఆసక్తి పెంచుకోవాలని డీన్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రిషి విద్యాలయ పాఠశాలలో ఒక వారం పాటు గణిత కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా గణిత క్విజ్, గుణకార పట్టికలు, గణిత సమస్యలు, వివిధ గణిత పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను డీన్ భాస్కర్, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, రవీంద్ర విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత విద్య ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## జగన్ బర్త్‌డేలో ఉన్మాద
## చర్యలపై కేసులు నమోదు

**- నిందితులను ఊరేగించిన టూ టౌన్ పోలీసులు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరిం చుకొని వైసిపి కార్యకర్త లు నిబంధనలకు విరుద్ధం గా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులు కలిగించడంపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఆరు మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వీరిని బుధవారం సాయంత్రం పట్టణంలో ఊరేగింపుగా పోలీస్ స్టేషన్ కి తరలించారు. వైసిపి నాయకులు తిమ్మారెడ్డి మల్లికార్జునరెడ్డి, రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి, దేవరపల్లి ఓబిరెడ్డి, నీలా వినయ్, దాసరి మల్లికార్జున, సాకే కాశప్ప లను అరెస్టు చేసి నట్లు టూ టౌన్ సిఐ రెడ్డప్ప పేర్కొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్
## నాయకులకు ఘన సన్మానం



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:ధర్మవరం రిటైర్డ్ ఉద్యోగులను బుధవారం ఘనంగా సన్మానించారు. ధర్మవరం ఎన్జీవో హోం నందు జరిగిన సమావేశంలో 70 సంవత్సం ముల పూర్తి అయిన రిటైర్డ్ ఎంప్లాయిస్ కి సన్మాన సభ నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో రిటైర్డ్ ఎంప్లాయ్ జైలరైన బిల్లూరి వెంకటేశులు ఉన్నారు.

## అక్షయ ఈ టెక్నో స్కూల్లో
## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..



**రామగిరి మేజర్ న్యూస్:** శాంతి, ప్రేమ, నిరాడంబరతకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని అక్షయ ఈ టెక్నో స్కూల్ అధినేత సుదర్శన్ పేర్కొన్నారు. నేడు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి కేక ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులు శాంతా క్లాస్ వేషాలతో అలరించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాదవ కళ్యాణ మండపానికి
## రూ.90లక్షలు ఎంపీ నిధులు మంజూరు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల యాదవ కులస్తులు వివాహాలు శుభ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు యాదవుల సౌకర్యం కోసం గోరంట్ల మండలంలో యాదవ కులస్తులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కళ్యాణం మండపానికి ఆర్థిక సహాయం చేయాలని యాదవ సంఘం నాయకులు ఎంపీ పార్థసారథికి విన్నవించారు. వెంటనే స్పందించి ఎంపీ పార్థసారథి గోరంట్ల యాదవ కళ్యాణ మండపానికి 90 లక్షలు రూపాయలు ఎంపీ నిధులు కేటాయిస్తున్నట్లు ఎంపీ పార్థసారథి ప్రకటించారు. దీంతో యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ పార్థసారథికి అక్కడే ఉన్న మడకశిర ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షులు యంఎస్ రాజును యాదవ సంఘం నాయకులు పూలమాలలు వేసి దుశాలవలతో సత్కరించి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు టిడిపి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహప్ప, యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మి నరసప్ప, యాదవ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, యాదవ కులస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి
## ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం వర్తింపు




రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని పెద్దకోడిపల్లి గ్రామానికి చెందిన నందిని ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించింది. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ.2లక్షల చెక్కును ఆమె భర్త పాత అన్నకు కెనరా బ్యాంక్ సభ్యులు అందజేశారు. గతంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో నందిని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన లో పేరు నమోదు చేసుకున్నారని వారి కుటుంబ సభ్యులకు పరిహారం అందేలా చర్యలు తీసుకున్నానని సిఎఫ్ఐ కౌన్సిలర్ మోహన్ కుమార్ తెలిపారు. పిఎం ఎస్ బి వై, పిఎంజెజెవై, భీమా పథకాలు గురించి తెలుసుకోవాలని ప్రజలకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ గంగాధర, సన్నీ, సురేష్, ఇర్ఫాన్, ఆదెప్పు, సి ఎఫ్ ఐ సమన్వయకర్త, శివ శంకర్ రెడ్డి, మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగివేమన విగ్రహ ప్రతిష్టకు విరాళం అందజేత



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా యోగి వేమన విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట కోసం గోరంట్ల మండలం ఎగువ గంగంపల్లి పంచాయతీకి చెందిన గంగాపల్లి భూమిరెడ్డి కీర్తిశేషులు లక్ష్మి దేవమ్మ, కీర్తిశేషులు నరసింహారెడ్డి, కీర్తిశేషులు గిరిజమ్మ వారి కుమారులు గంగాపల్లి రామిరెడ్డి, రాజేంద్రరెడ్డి, రవింద్రారెడ్డి ద్వారా రూ.2,10,116లు (రెండు లక్షల పది వేల నూట పదహారు రూపాయలు) విరాళం ఇవ్వడం జరిగింది. వారికి రెడ్డి సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షలలో
## మంచి ఫలితాలను తీసుకురావాలి..

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు**



రామగిరి మేజర్ న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు పట్ల ఎలాంటి ఒత్తిడి ఆందోళన లేకుండా చేయడం కోసం 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుంది .ఈ సందర్భంగా బుధవారం రామగిరి మండలం విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్లిప్ టెస్టను కండక్ట్ చేయడం మార్పులను నమోదు చేయడం వంటి వివరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలను తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఐదవ తరగతి విద్యార్థులకు బేస్ లైన్ అసెస్మెంట్ టెస్టులను గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

## పంచాయతీ షాపింగ్ రూముల వేలం

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో ఉన్న పంచాయతీ షాపింగ్ రూముల అద్దె వేలం పాటను శనివారం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి పుష్పావతి పేర్కొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ యందు 12 రూములు ఉండగా అందులో ఒకటో నెంబర్ రూము ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ అయినట్లు మిగిలినవి జనరల్ కేటగిరి కేటాయించినట్లు వేలం పాటలో పాల్గొనవలసినదిగా వారు పంచాయతీ సూచించిన మేరకు ధరావత చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

### సిడిపిఓ అనురాధ



అనంతపురం సిటీ, మేజర్ న్యూస్, డిసెంబర్ 23 అనంతపురం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండని సిడిపిఓ అనురాధ తెలిపారు. అనంతపురం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. వీటికి సంబంధించి రోస్టర్ ప్రకారం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. సంబంధిత అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిన తర్వాత అర్హత కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## అగళిలో కొత్తగా 3 పంచాయతీలకు ప్రతిపాదనలు



అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో గత ఎన్నికల వరకు 13 పంచాయతీలు ఉండగా కొత్తగా కోడిపల్లి పంచాయతీని విభజించి కొత్తగా దాసే గౌడనహళ్లి పంచాయతీ ఏర్పాటుకు, ఇ నగలూరు పంచాయతీని విభజించి కొత్తగా దొక్కలపల్లి పంచాయతీ ఏర్పాటుకు,అదేవిధంగా రాగే లింగనపల్లి పంచాయతీని విభజించి కొత్తగా హనుమనపల్లి పంచాయతీ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఈ క్రమంలో అర్జీహళ్ళి పంచాయతీలో అర్జీపల్లి, బొమ్మ రసనపల్లి గ్రామాలు, కొత్త హ నుమనపల్లి పంచాయతీలో హ నుమనపల్లి, నరసే గౌడన పాళ్య గ్రామాలు ఇనగలూరు పంచాయతీలో ఇనగలూరు, ఐ.తొ ణసనపల్లి గ్రామాలు, కొత్త దొక్కలపల్లి పంచాయతీలో దొక్కలపల్లి, దొ క్కలపల్లి వడ్డెర పాలెం, దొక్కలపల్లి గొల్లహట్టి, హనుమయ్యనపాలెం గ్రామాలు, కోడిపల్లి పంచాయతీలో కోడిపల్లి, ముక్కడంపల్లి, ముక్కడంపల్లి గొల్ల హట్టి గ్రామాలు, కొత్త దాసే గౌడన హళ్లి పంచాయితీ లో దాసే గౌడనపల్లి,పూలపల్లి, జంగమర హళ్లి గ్రామాలను కలిపినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఆన్లైన్ లావాదేవీలు పై జాగ్రత్త వహించాలి

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి , ప్రసంగిస్తూ డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు "జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ వారోత్సవాలసందర్భంగా ఈ సంవత్సరం థీమ్ "వినియోగదారుల డిజిటల్ న్యాయపరిపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం డిజిటల్ ఈ ఫైలింగ్ కు డిజిటల్ సౌలభ్యం "అన్న అంశం పై జరుగుతుంది అని రోజు స్థానిక పెన్షనర్స్ భవనము లో ఆ సంఘ కార్యదర్శి తిప్పేస్వామి అధ్యక్షతన ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986పై విశ్రుత మైన అవగాహన, మరల ఈ చట్టం సవరణ 2019ను కూడా ప్రచారం వినియోగదారుడు తీసుకొన్న వస్తువులు , నాణ్యతలోపం, ఎక్స్పైరీ, ఎమ్మార్పీ మ్యాన్యాక్చర్ తేదీ, ఎమ్మార్పీ ధర, విటన్నీటి పై జాగ్రత్త లు, కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలిని అని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరిసమావేశంలో ఈ విషయాలు వివరించారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, జర్నలిస్ట్ లింగప్రసాద్, కృష్ణ మూర్తి, శివ ప్రసాద్, మరెన్న, ఆంజనప్ప, ఫక్రుద్దీన్, అనంతనేని నరసింహులు భగవాన్ దాస్, హరి కృష్ణ నాగరాజు, ప్రసాద్ ,జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, తదితరులు పాల్గొన్న రు, ఈ వినియోగదారుల చట్టం ఓ వజ్రా యుదం అని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని సూచించారు.



## ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో హరీష్ బాబు ఆకస్మిక తనిఖీ



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం, గాంధీ నగర్లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఆసుపత్రిలో రోగులకు తగ్గట్టు పడకలు ఉన్నప్పటికీ వినియోగం లేకుండా ఉండటం, వైద్యులు లేకపోయినా కనీసం ఆ శాఖ, ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకోకపోవడం వల్ల సిబ్బంది అవలంబిస్తున్న నిర్లక్ష్యంపై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిపై వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో పాటు ఉన్నత ఆరోగ్య శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని హరీష్ బాబు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి పూర్తిగా వివరించగా, ఈ ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే పరిష్కరించడమే తమ బాధ్యత అని హరీష్ బాబు అన్నారు.

## గతంలో పశుసంపదే ఆర్థిక హోదా

**పాడి పరిశ్రమ అభివృద్ధికి గోకుల షెడ్ల నిర్మాణం**
**ఎంపీపీ ఆదినారాయణ యాదవ్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గతంలో పశు సంపదను వారి ఆర్థిక హోదాగా గుర్తించి వారిని, గత వైభవాన్ని పునరుద్ధరించడానికి, రైతన్నకు అదనపు ఆదాయం కల్పించడానికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున గోకుల షెడ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో నూతన గోకులం షెడ్డు నిర్మాణానికి ఎంపీపీ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులు, పశు పోషణ ద్వారా జీవనోపాధి పొందుతున్న పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడానికి. అదనపు ఆదాయ కల్పనకు, పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా రైతుల మెరుగైన జీవనం సాగించాలని ఆలోచనతో పెద్ద ఎత్తున గోకుల షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఆసక్తిగల రైతులు ప్రభుత్వాన్ని సంప్రదించాలన్నారు. మండలానికి 69 గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతా లలో పాడి పరిశ్రమ ద్వారా పాల వెల్లువ సృష్టించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గోకుల షెడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మంజుల, ఏపీవో గోపాల్, హౌసింగ్ ఏఈ సుదర్శన్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంట్ కమిటీ లో పలువురికి చోటు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కమిటీలో పుట్టపర్తి కి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులకు పార్లమెంట్ కమిటీలో స్థానం లభించింది. పుట్టపర్తి మండల నాయకులు రాసింపల్లి శ్రీరామ్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్ష పదవి, శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆఫీస్ సెక్రటరీగా అంబులెన్స్ రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులుగా రాసింపల్లి శ్రీరాంరెడ్డి అధికార ప్రతినిధిగా సోమశేఖర్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కే గంగాధర్ మీడియా కోఆర్డినేటర్ గా మణి కుమారి ,కమిటీలో చేర్చినట్ల ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. ముఖ్యంగా పార్లమెంట్ ఆఫీస్ సెక్రటరీగా ఎంపికైన పుట్టపర్తి అంబులెన్స్ రమేష్, గతంలో సిబిఎన్ ఆర్మీ లో నియోజకవర్గ అధ్యక్షునిగా ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షునిగా, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేశారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీపై అతను చూపిన చొరవ, పార్టీ అభివృద్ధికి కృషి, తదితర విషయాలను దృష్టిలో ఉంచుకొని తనకు ఈ పదవి అప్పజెప్పిన రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకుల అంబు లెన్స్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక తన ఎంపికకు కృషిచేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజుకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎంపికైన నాయకులకు, పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## నగరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం సిటీ, మేజర్ న్యూస్, డిసెంబర్ 23 నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట ఉన్న మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. 50 సంవత్సరాల పైబడి వయస్సు కలిగిన వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో మృతదేహాన్ని వైద్యులకు చూపగా మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 23 నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వజ్రకరూరు మండలం ఎన్ ఎన్ పి తాండాకు చెందిన శంకర్ నాయక్ అనే వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం మధ్యాహ్నం గ్రామంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందపడగా తీవ్ర గాయాలు పాలయ్యాడు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా బుధవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు విసి రిజిస్ట్రార్ అభినందనలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో అక్టోబర్, నవంబర్ నెలలలో నిర్వహించిన జిందాల్ సా ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో కె. హస్విత, వై. సందీప్ కుమార్ మెకానికల్ విభాగం నుంచి ఎంపిక కాగా బి. చక్రధర్ ఎలక్ట్రికల్ విభాగం నుంచి ఎంపిక అయ్యారు. వీరికి వార్షిక వేతనంగా 5.5 లక్షలు గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్ మెంట్ ఆచార్య ఆర్. కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర అభినందించారని జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జె. శ్రీనివాసులు తెలిపారు.



## నల్లమాడ ఎస్సైగా సతీష్ కుమార్

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో ముందు ఉంటానని నూతన ఎస్సైగా సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆయన బాధ్యతలు చేపట్టారు. పరిగి మండలంలో విధులు నిర్వహిస్తున్న సతీష్ కుమార్‌ను నల్లమాడ పోలీస్ స్టేషన్కు బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టడం జరిగింది.

# ఆసుపత్రిలో డిష్యుం డిష్యుం..

**ఎక్స్ రే లో కొట్టుకున్న ఇద్దరు ఉద్యోగులు...**
**నువ్వెంత అంటే నువ్వెంత అంటూ బాహాబాహి..**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం...**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**




అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 23నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఉద్యోగులు దౌర్భాగ్యంగా కొట్టుకుంటున్న వైనం చోటుచేసుకుంది. ఉన్నతాధికారుల మధ్య నెలకొన్న అనైక్యత కారణంగా కిందిస్థాయి ఉద్యోగులు బాహా బాహీకి దిగుతున్నారు. రోగుల బాధలు ఏమాత్రం పట్టని దౌర్భాగ్యమైన విధులను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు నిర్వహిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులకు వైద్యం అందించాల్సిన అధికార యంత్రాంగం వారు చావు బతుకుల మధ్య ఉన్న కనీసం పట్టించుకోలేని దరిద్రమైన పరిస్థితుల్లో ఉన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిత్యం ఘర్షణలు కొట్లాటలు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడే ఘటనలు రోజు చోటు చేసుకుంటున్న ఇక్కడి అధికార యంత్రాంగం మాత్రం ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని లక్షల వ్యయంతో తమ క్యాబిన్లను తయారుచేసుకుంటన్న ఉన్నతాధికారులు కిందిస్థాయి ఉద్యోగులపై కనీస చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం అభాగ్యుడు మృతి చెందిన కనీసం పట్టించుకునే వారే కరువయ్యారు. ఇలాంటి సంఘటనలు తరచూ రోజు చోటు చేసుకుంటున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎక్స్ రే విభాగం లో ఇద్దరు ఉద్యోగులు బాహాబాహుకి దిగారని దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉద్యోగులు చెప్పలేని మాటలతో దుర్భాషలాడినట్లుగా తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొంతమంది ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన పాలన కారణంగా ఇలాంటి దుర్భరమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. వారు కేవలం తమ పెత్తనం చెలాయించుకుంటూ పోతున్నారే తప్ప ఆసుపత్రి వ్యవహారాలలో ఏమాత్రం వారికి పట్టు లేకపోవడంతో ఆసుపత్రి వ్యవహారం రోజు రోజుకు దిగజారి పోతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మహిళా భద్రత, శక్తి యాప్ పై అవగాహన సదస్సు..

**వార్డు సంరక్షణ కార్యదర్శులకు చట్టాలపై అవగాహన కల్పించిన డీఎస్పీ**
**సమస్యలపై దృష్టి పెట్టి సాధన దిశగా కృషి చేయాలి డీఎస్పీ రవిబాబు**





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** మహిళా భద్రత, శక్తి యాప్ వినియోగంపై డీఎస్పీ రవిబాబు వార్డు సంరక్షణ కార్యదర్శులకు, మహిళలకు, పలు సంఘాల మహిళలకు డీఎస్పీ కార్యాలయంలో అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మహిళలకు పలు చట్టాలపై అవగాహన కల్పించడం మా ముఖ్య ఉద్దేశం అన్నారు. వార్డ్ సంరక్షణ కార్యదర్శులు, శక్తి యాప్, మహిళా భద్రత వినియోగించుకోవడంతో మహిళలకు రక్షణగా ఉంటుందన్నారు. ప్రతి వార్డులో గ్రామాలలో శక్తి యాప్ మహిళలు కు ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. మహిళలపై వరకట్న వేధింపులు, బాల్యవివాహాలు, మహిళలపై అఘాత్యాలు, పలు సమస్యలపై డీఎస్పీ రవిబాబు పలు చట్టాలను వివరించి మహిళలకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు. మహిళలపై ప్రత్యేక శ్రద్ధ తోటి మహిళలే దృష్టి సాధించాలని డిఎస్పి రవిబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళ రక్షణకు పలు చట్టాల గురించి డీఎస్పీ వివరించారు. మహిళల సమస్యలపై పోలీస్ వ్యవస్థతోపాటు, పలు మహిళ సంఘాలు, వార్డు సంరక్షణ కార్యదర్శులు, ప్రత్యేక దృష్టి పెట్టి వాటి సాధనకు కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మణులకు డిఎస్పి రవిబాబు విజ్ఞప్తి చేశారు. మహిళలు ఆపదలో ఉన్న అత్యవసర పరిస్థితుల్లో 1098, 112, పలు టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించి సమస్యను నేరుగా పోలీసులకు తెలియపరచాలన్నారు. అనంతరం మహిళలపై దాడులకు పాల్పడిన తదితర కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులను సంప్రదించాలని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ హరినాథ్, గణేష్, ఎస్సై లోకేష్, పోలీస్ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఉమ్మడి వనరులు పునరుద్ధరణ మరియు జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలు లో బాగంగా బుధవారం అనంతపురం జిల్లా డ్వామా పీడీ కార్యాలయంలో 6 మండలాల ఉపాధి హామీ సిబ్బందికి డ్వామా పీడీ యన్. సలీంభాషా ఆధ్వర్యంలో జిల్లాలో స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి, ఎస్ఎంసి స్ట్రక్చర్స్ పైన ఒక్క రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐటిసి, వై డి ఓ , సార్డ్స్ సంస్థ వారి అనుసంధానంతో ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమం లో నార్పల, శింగనమల, బుక్కరాయసముద్రం, పుట్లూరు ఎల్లనూరు పెద్దపప్పూరు మండలాలకు సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాలలో, గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025 26 సంవత్సరంనకు సంబంధించి వర్క్ ప్లానింగ్లో డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో పొందుపరిచిన వర్క్స్ పొందుపరచడంపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి వనరుల అభివృద్ధి, సంరక్షణ ప్రస్తుతం ఎంత అవసరమని ప్రకృతిలో అనేక మార్పులు సంభవించుకుంటున్న సందర్భంగా ప్రకృతిని రక్షించుకొని జీవజాతిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పి సీఈఓ జి శివశంకర్ తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆరు మండలాల ఉమ్మడి వనరుల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల పైన సమగ్ర సమాచారం డీటెయిల్స్ రిపోర్ట్ ఉపాధి సిబ్బందికి తెలియపరిచి సంబంధిత ఎన్ఆర్ఎం వర్క్స్ వివరాలు వారికి తెలియపరిచారు. ప్రాజెక్టు అమలులో భాగంగా జిల్లా స్థాయిలో పూర్తి సహాయసకారాలు అందిస్తామని డ్వామా పీడీ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, జడ్పి సీఈవో జి. శివశంకర్, డ్వామా పిడి పీడీ ఎన్ సలీం భాష,జె.విశాలాక్షి ఐటిసి ప్రాజెక్టు ఇంజనీర్ ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్ సుధాకర్ రెడ్డి అడిషనల్ పీడీ వాటర్ షెడ్ ఏపీడి సిబి విజయ్ కుమార్, అసిస్టెంట్ పీడీ చెన్నకేశవులు, 06 మండ లలా ఐడబ్ల్యూ ఎంపీ ప్రాజెక్టు ఆఫీసర్స్,మేనేజర్ పి.లక్ష్మీ నారాయణ ప్లాంటేషన్ మేనేజర్ పి. క్రాంతి సాడ్స్ ప్రాజెక్టు మేనేజర్ ఎం ఫ్లోరెన్స్ దీప డిప్యూటీ రీజనల్ ఆఫీసర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏ నీలవేణి ఎఫ్ ఎస్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ , కృష్ణ, ఆరు మండలాల ఏపీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు ఈసీలు, సాడ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ రంగారెడ్డి, విశ్వేశ్వర, దామోదర తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నిర్లక్ష్యం..

**ఆసుపత్రిలో నిండా నిర్లక్ష్యం**



అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిండా నిర్లక్ష్యం దర్శనమిస్తోంది. రోగులకు ఆసుపత్రి ప్రాంగణంలో తరలించేందుకు సరైన ఉపకరణాలు లేక తీవ్ర వస్తులు ఓవైపు పడుతుండగా మరోవైపు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పరికరాలు ఎక్కడ ఎక్కడ వేస్తూ ఉండడంతో తమ ఇష్టమొచ్చినట్లుగా బయటనుంచి తీసుకు వెళుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలోని సిబ్బందికి విషయాన్ని తెలియజేసిన వారు ఏమాత్రం పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో నిండా నిర్లక్ష్యం దర్శనమిస్తున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. నిర్లక్ష్యపు విధులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# వెంకటాద్రి పల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి

**ఒకరికి తీవ్ర గాయాలు**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో బొజ్జప్ప (45) మృతి చెందాడు, దేవా అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయినా సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు బోరంపల్లి గ్రామానికి చెందిన బొజ్జప్ప ఎర్రగుడి గ్రామంలో జరిగే ఊరు దేవర వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకటాద్రి పల్లి గ్రామం సమీపంలో ముదిగల్లు గ్రామానికి చెందిన దేవా ఎర్రగుడికి పోతు ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో బొజ్జప్ప అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడని, దేవా అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అవడంతో కళ్యాణదుర్గము ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

## ఏపీజేఎఫ్ కమిటీ

# ఏకగ్రీవ ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుల సమక్షంలో ఎన్నికలు**

**ధర్మవరం నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు జ్వాలా ప్రసాద్ రెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యం అన్నారు. ఉమ్మడి అనంతపురం ఏపీజేఎఫ్ అధ్యక్షుడు రామాంజినేయులు,శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఎన్జీవో హోం లో బుధవారం ఎన్నికలు జరిగాయి, ధర్మవరం నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు జ్వాలా ప్రసాద్ రెడ్డి ని ఎన్నుకున్నారు, జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, గౌరవ అధ్యక్షులు రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్ట్ అని, ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తున్నామని, సమాజం కోసం పని చేసే ప్రతి జర్నలిస్ట్ కి కూడా సమస్యలు ఉంటాయని, వాటిని ఏపీజేఎఫ్ కమిటీల ద్వారా పరిష్కరించాలని, నూతనంగా ఎన్నికైన కమిటీలు కష్టపడి పనిచేసి, తోటి జర్నలిస్టుల సమస్యలు తీర్చుడానికి కృషి చేయాలన్నారు, ధర్మవరం నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. జర్నలిస్ట్ ల సమస్యల పై పోరాడుతానని, ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు అక్రిడేషన్ వచ్చేలా కృషి చేసి, ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలం, ప్రభుత్వం ఇచ్చేలా పాటుపడి, జర్నలిస్ట్ లకు అండగా నిలబడతానన్నారు. జర్నలిస్ట్ అభివృద్ధికి కృషి చేస్తానని, త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు. ధర్మవరం నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు జ్వాలా ప్రసాద్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఏపీజేఎఫ్ 99 రిపోర్టర్ నరసింహమూర్తి, స్వతంత్ర ఛానల్ నాగార్జున, 6టీవీ మంజునాథ్, వార్త రిపోర్టర్ ప్రశాంత్ రెడ్డి, సూర్య రిపోర్టర్ చింత రమణ, మన వార్త రిపోర్టర్ రామాంజనేయులు, అనంత వార్త సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 118వ ఉచిత వైద్య చికిత్స శిబిరం సద్వినియోగం చేసుకోండి

**- క్యాంప్ చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 118వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతినెల నాల్గవ ఆదివారం ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహించడం మాకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా ఈ శిబిరానికి చిన్న పిల్లలు, వృద్ధులు, పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని చక్కటి ఆరోగ్యం పొందాలని తెలిపారు. ప్రముఖ డాక్టర్లు వివేక్ కుళ్లాయప్ప, విట్టల్ - దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు- చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ జైదీపు నేత - గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ - హైదరాబాద్, డాక్టర్ సతీష్ కుమార్ - ఎముకల వైద్యనిపుణులు, జస్ట్ నీ పనులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ వినయ్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలను అందించి, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందన్నారు. ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. రోగులు ఇంతకు మునుపు వాడుతున్న మందుల వివరాలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు కూడా నిర్వహించబడును అని తెలిపారు. ఈ శిబిరమునకు దాతలుగా కీర్తిశేషులు బద్దెల బాలమ్మ, కీర్తిశేషులు బద్దెల వెంకటరామయ్య, కీర్తిశేషులు బద్దల వరలక్ష్మి, కీర్తిశేషులు బద్దెల వెంకట రత్నయ్య జ్ఞాపకార్థం వీరి కుమారులు బివి శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ వ్యవహరిస్తారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ, పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే సారు..!!

# దాహార్తి తీర్చరా ప్లీజ్!!

**తాగునీటికోసం ఖాళీ బిందెలతో**
**ఎంపీడీవో కార్యాలయం ముట్టడి .**



కుందుర్పి( మేజర్ న్యూస్తాగడానికి నీరులేకు అల్లాడిపోతున్నాం తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మహాంతపురం గ్రామప్రజలు బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. మాకు తాగునీరు అందించండి మహాప్రభు అంటూ మహాంతపురం గ్రామ ప్రజలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని నిలదీశారు.. మండల పరిధిలోని మహంతపురంలో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడడంతో అనేకమంది గ్రామప్రజలు ఖాళీ బిందెలతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించి నీటి సమస్య తీర్చే అంతవరకు కదిలేది లేదంటూ భీష్మించారు. తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న మహంతపురంలో పంచాయితీ బోర్లలో నీరు ఇంకిపోవడంతో అరోకోరోగా వస్తున్న తాగునీరు ప్రజలకు సరిపడడం లేదు. నీటి సమస్యను గుర్తించిన గొల్ల కాలనీవాసులు ఇంటికో వెయ్యి చందా వేసుకుని తాగునీటి బోరు తవ్వించినప్పటికీ నీరు పడకపోవడంతో నిరాశ చెందారు. ఈవిషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎంపీడీవో సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశించినట్లు సమాచారం ఉన్నప్పటికీ స్థానికఅధికారుల నిర్లక్ష్యంతోనో లేక గ్రామ ప్రజలకు మంచినీటిని అందించాలన్న మంచి అభిప్రాయం లేకపోవడంతోనో, తమకు నీరుఅందడం లేదని దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చలికాలంలోనే తాగడానికి నీరు అందక ఇబ్బంది పడుతున్న మాకు ఎండాకాలం వస్తే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజాఅవసరాలు తీర్చటంలో ముందున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు ప్రత్యేకచొరవ తీసుకొని మహాంతపురం ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారుకోరారు

## టీడీపీ పార్లమెంట్

## కార్యదర్శిగా నరేష్ నియామకం



గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి గా నరేష్ నియమించడం జరిగింది. రాష్ట్ర పార్టీ కార్యాలయం నరేష్ కార్యదర్శి గా నియమిస్తూ ప్రకటన విడదాలా చేయడం జరిగింది. పార్టీలో గ్రామ స్థాయి కార్యకర్తగా, సర్పంచ్ గా అంచెలంచెలుగా ఎదిగి నేడు పార్లమెంట్ కార్యదర్శి గా నియమితులు కావడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించడం జరిగింది.

## ఘనంగా అయ్యప్ప స్వాములు గ్రామోత్సవం



కుందుర్పి మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కుందుర్పి లో అయ్యప్ప మాలాదారుల గ్రామోత్సవం కార్యక్రమం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక అల్లాపురం రోడ్ లో ఉన్న శివాలయం నుండి స్వామి వారి ప్రత్యేక అలంకరణతో మాలాధారులు ప్రధాన రహదారుల గుండా గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మాలధారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యోగివేమన విగ్రహానికి వడిగి ఫ్యామిలీ విరాళం.



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని గుంతపల్లి ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి, జయ చంద్రారెడ్డి పడిగి ఫ్యామిలీ సభ్యులు గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వేమారెడ్డి విగ్రహానికి విరాళం ప్రకటించారు. గుంతపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జయచంద్ర రెడ్డి మరియు ఎంపిటిసి ఓబుల్ రెడ్డి లు గోరంట్ల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న యోగివేమన విగ్రహ నిర్మాణానికి గాను తమ వంతు బాధ్యతగా రూ. 10,116ల నగదు విరాళాన్ని రెడ్డి సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహాసిల్దార్ కార్యాలయానికి వెళ్లే కూడలిలో నూతనంగా నిర్మిస్తున్న యోగి వేమన విగ్రహ నిర్మాణ స్థలం వద్ద బుధవారం రెడ్డి సంఘం నాయకులకు దాతలు ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి, జయచంద్ర రెడ్డి చేతుల మీదుగా నగదు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సంఘం నాయకులు అభినందించారు.

## అయ్యప్ప స్వామి హుండీ ఆదాయం రూ.1లక్ష 55వేలు..



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గోరంట్ల పట్టణంలోని దమర్ రోడ్డి అయ్యప్పస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ. 1.55లక్షలుగా లెక్కించారు. బుధవారం గురు స్వామి, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేశారు. గోరంట్ల పట్టణంలోని దామర బొడ్డు సరస్వతీ విద్యా మందిరం వద్దగల అయ్యప్ప స్వామి ఆలయంలోని ధర్మ హుండీని ఆలయ నిర్వాహకులు లెక్కింపు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు, ఆలయ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గుడిసె నాగరాజు, మణి, చాకలి రంగా, సతీష్, పాల శ్రీనివాసులు, లోకేష్ తదితరుల నేతృతంలో హుండీ లెక్కింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది మొదటి లెక్కింపు చేపట్టినమని ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ. 1.55లక్షల ఆలయానికి ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ ఎంతో ముఖ్యమైనది

**కరస్పాండెంట్ ఎస్ చాంద్ బాషా..**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు ఎంతో ముఖ్యమైనదని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎస్. చాంద్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ పండుగలను దృష్టిలో ఉంచుకొని చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం చాంద్ భాషా మాట్లాడుతూ యేసు ప్రభువు పుట్టిన నుంచి ప్రజలకు చేసిన సేవలను వారు కొనియాడారు. ప్రతి మనిషి స్వార్థము విడనాడాలని నిస్వార్థంతో ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. కలిసిమెలిసి ఉంటే జీవితంలో సుఖము దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాలూకా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ మండలంలోని ఎన్ ఎస్ గేట్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల కమిషనర్లుగా మురళి, భాస్కర్ రెడ్డి, మరియు ఓబులేష్ వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులు తాలూకా కమిటీలోని వివిధ బాధ్యతలకు ఎన్నికైన వారు:తాలూకా అధ్యక్షుడు శ్రీనివాసులు,సెక్రెటరీ శ్యామల (హాస్టల్ వార్డెన్ ),అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి నాయక్ (మెడికల్ ఆఫీసర్ )ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామలక్ష్మమ్మ,కోశాధికారి హరికృష్ణ,వైస్ ప్రెసిడెంట్లు అనిత (ఏఎన్ఎం), శంకరప్ప (హాస్టల్ వార్డెన్), శ్రీజ (ఏఎన్ఎం), భాస్కర (పంచాయతీ సెక్రటరీ), జై చంద్ర (పంచాయతీ సెక్రటరీ). జాయింట్ సెక్రెటరీలు:పార్వతి , శ్రీలక్ష్మి (ఏఎన్ఎం), రాధిక (ఏఎన్ఎం), రమాదేవి (ఏఎన్ఎం), మహేష్ (వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయం)ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి నియామక పత్రాలను అందజేసి, అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

# పిఏబిఆర్ కుడికాలువకుపడిన గండి పూడ్చే పనులు త్వరగా పూర్తి చేయాలి

### గండిపూడిక పనులు పరిశీలించిన సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని పీఏబీఆర్ డ్యాం కుడి కాలువ జల్లేపల్లి దగ్గర గండిపడిన ప్రదేశమును కాలువ పనులు మరమ్మత్తుల ను సిపిఎం జిల్లా బృందం పరిశీలించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీ.రామిరెడ్డి, ఆర్ చంద్ర శేఖర్ రెడ్డి, ఎం.కృష్ణ మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజా,పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు టి.సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుడి కాలువ ద్వారా 49 చెరువులకు గత నెల 25 నీళ్లు విడుదల చేస్తామని అధికారులు ప్రకటన చేసారు. కాలువలో జంగిల్ క్లియరెన్స్ చేయకుండానే పీఏబీఆర్ డ్యాం నుండికుడి కాలువకు నీరు విడుదల చేయడంతో కాలువ సరిగా లేకపోవడంతో గండి పడి నీరు పోలాలలోకి పోవడంతో రైతులుసాగు చేసిన పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు కుడి కాలువ కింద ఉన్న 49



చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరాలంటే కాలువకు ఎక్కడ గండ్లు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని చెరువులకు నీరు అందించాలి.
గండ్లు పడడం వల్ల వరి,వేరుశనగ,చీని ఇతర పంటలుదెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు పూర్తిస్థాయిలో పడిన గండి పూడ్చి చెరువులకు వెంటనే నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెరువులకు నీరు అందే వరకు పర్యవేక్షణ జరిపి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అనంతపురం జిల్లా సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని అధికారులను కోరారు..

# హెడ్ క్లర్క్ పై చర్యలు తీసుకోండి

### వికలాంగులపై అనుచితంగా ప్రవర్తించిన ఉద్యోగిపై చర్యలు శూన్యం

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వికలాంగులు .....



**అనంతపురం, మేజర్ న్యూస్, :** వికలాంగులు ఇబ్బంది పెట్టిన కళ్యాణదుర్గం ఆర్టీసీ హెడ్ క్లర్క్ శివప్రసాద్ పై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు అని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ఆఫీస్ నందు పర్సనల్ ఆఫీసర్ చిన్నరాయుడు ని కలిసిన అసోసియేషన్ బృందం తమ వినతి పత్రాన్ని సమర్పించారు. గత నెల నవంబర్ 26వ తేదిన ఆర్ఎం ఆఫీస్ నందు పిఓ చిన్నరాయుడు ని కలసి హెడ్ క్లర్క్ శివప్రసాద్ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయవలసిందిగా దివ్యాంగుల సంఘాలు కలవడం జరిగింది. నవంబర్ 28వ తేదీన కళ్యాణ దుర్గం డి ఎం కి ఎంక్వయిరీ ఆఫీసర్ గా పరిశీలించి వివరాలు ఇవ్వమని ఆర్ ఎం ఆఫీస్ నుంచి పంపడం జరిగిందని పిఓ చెప్పారు. ఇంకో పది రోజుల్లో ఎంక్వైరీ పూర్తవుతుందని తదుపరి వివరాలు వచ్చిన తరువాత అతనిపైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రసూల్, వికలాంగుల సహాయకుడు సుధాకర్, మక్బూల్, ధనుంజయ జిల్లా అధికార ప్రతినిధి శేషావలి పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాలలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ కొనుగోలు చేసే ప్రతి వస్తువులోనూ, సేవలోనూ లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉందనీ,. కానీ ప్రస్తుత కాలంలో మోసాలు ఎక్కువై పోయాయన్నారు. చివరికి మనం తాగే పాల్లు, నీళ్లలో కూడా నాణ్యత లేకుండా పోతుందని తూకాల్లో భారీగా తేడాలు ఉంటున్నాయనీ,. వీటిపై ఎవరైనా ప్రశ్నిస్తే, నిలదీస్తే తప్ప న్యాయం జరగడం లేదన్నారు. ఈ తరహా మోసాలను అరికట్టాలంటే వినియోగదారులే మేల్కొనాల్సిన అవసరం చాలా ఉందన్నారు. తమ



హక్కులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరముంది. నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిచడంతో పాటు వారి హక్కులు, ఏర్పాటైన పరిరక్షణ చట్టం, ఫిర్యాదు ఏ విధంగా చేయాలనే తెలిపారు.కళాశాల ఏవో .శ్రీనాథ్ మాట్లాడుతూ వస్తువులు కొనుగోలులో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు ఏ.నాగలక్ష్మి,సి.విశ్వతేజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా కర్ణాటకకు

### ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై లోకేష్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామ శివార్లలో ఉన్న పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి కర్ణాటక కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను ఏపీ – కర్నాటక రాష్ట్ర సరిహద్దులో పట్టుకుని సీజ్ చేశామని స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ బుధవారం మీడియాకు తెలిపారు. గతంలో కూడా వీరిపై కేసులు నమోదు చేసి, తహశీల్దార్ వద్ద బైండవర్ చేశామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా తరలించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రకృతి సంపదను దోచేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. పట్టుబడిన వ్యక్తే మరోసారి పట్టుబడితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని ఆయన డ్రైవర్లను హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే అక్రమంగా ఇసుకను తరలిస్తే 9490108374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేసే తక్షణమే తన సిబ్బందితో కలసి దాడులను చేపడతామని ఆయన చెప్పారు. ప్రకృతి సంపద పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన మండల ప్రజలను కోరారు. ప్రకృతి సంపద అయిన ఇసుకను కాపాడుకుని, భూగర్భ జలాలను పెంపొందించుకునే ప్రయత్నంలో ప్రతి ఒక రైతు, ప్రతి వ్యక్తి సహకారం ఇవ్వాల్సిన అవసరం చాలా ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న యాడికి మండల విద్యార్థిని



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనఉప్పలపాడు గ్రామంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి సుహాసిని రాష్ట్ర స్థాయిలో విజయవాడ యందు జరుగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, చిన్న పెద్దన్న మరియు గైడ్ టీచర్ వై. ఆర్. కృపావతి మరియు సహచర ఉపాధ్యాయులు అరుణకుమారి, విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచములో ప్రతి రోజు రోడ్డు ప్రమాదంలో అనేక వేల మంది చనిపోవడం, ప్రమాదములకు గురై తీవ్రంగా గాయపడి వికలాంగుల గా తయారు అవుతున్నారు. ఈ విషయాన్ని దృష్టి లో పెట్టుకొని ఆధునిక ప్రపంచంలో నూతన టెక్నాలజీతో పగలు, రాత్రి పూట ఎటువంటి వాహనాలలో ఐన ప్రయాణం చేసే వారు ఈ విద్యార్థిని తయారు చేసిన ఇంటెలిజెన్స్ స్మార్ట్ సన్ గ్లాస్ పెట్టుకుని డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవరు పొరపాటున నిద్ర పోయి కళ్ళు మూత వేస్తే వెంటనే సైరన్ మోగే విధంగా రూపొందించారు. మా పాఠశాల నుంచి మొదటి సారి గా రాష్ట్ర స్థాయికి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థిని సుహాసిని మరియు గైడ్ టీచర్ మరియు సహచర ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చిన్న పెద్దన్న మరియు ఇతర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యా కమిటీ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు.



# జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా కలేకుర్తి లాలెప్ప

**కనేకల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనేకల్ మండలం మాజీ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప కి తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా తెదేపా పార్లమెంటు ఉపాధ్యక్షుడు కలెకుర్తి లాలెప్ప మాట్లాడుతూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మరియు ఉప్పర సంఘం రాష్ట్ర సభ్యులు ఆనందరాజు మాట్లాడుతూ పార్టీ కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన కనేకల్ మండలం సీనియర్ నాయకుడైన లాలెప్పకి ఈ పదవి ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. చాలా ఏండ్లుగా పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం ఆహోర్నిశలు శ్రమించి కనేకల్లు మండలం లోని పెద్దన్న పాత్ర పోషించి ప్రతి ఒక్కరు మన్ననలు పొందిన వ్యక్తి లాలెప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్బాషా, మాజీ ఎంపీపీ కవిటు బూబ్, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, కురుబ నాగరాజు, మిల్లు నాగప్ప కేసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సుమతి ని బుధవారం మండల వైకాపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలలతో, దుశ్యాలువతో ఎస్సై కి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై ఎస్సై తో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మండల వైస్ కన్వీనర్ వైవి శంకర్ నాయుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వాలంటరీ విభాగం అధ్యక్షుడు ఆజాద్, హుస్సేన్ పీరా, ప్రభాకర్ రెడ్డి, అంజి నాయక్, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయమునకు రూ.1,10,116లు విరాళామందించిన భూశెట్టి కుటుంబం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయమునకు కనేకల్ మండల కేంద్రానికి చెందిన బుసెట్టి పద్మావతి ఉషారాణి కుమారుడు యోగీశ్వర్ కావ్య దంపతులు ఆలయ అదనపు గదులు నిర్మాణం కోసం రూ.1,10,116లు ప్రకటించారు. అలాగే రూ.10వేలు విలువగల 40 కేజీల ప్రసాదం వండే పెద్ద విరాళంగా అందించారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# శుభకార్యానికి హాజరైన జిల్లా టిడిపి సీనియర్ నాయకులు

**నార్పల మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం



నార్పల మండలం చామలూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు అయినా వెంకట శివుడు కోడలు హేమలత శ్రీమంతానికి హాజరైన లిఉమ్మడి అనంతపురం జిల్లా%ాణజజ% బ్యాంక్ చైర్మన్ శ్రీ ము%శీ%టిమడుగు కేశవరెడ్డి గారు,, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్సా నాయుడు గారు,లి మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### శ్రీ నేతాజీ హై స్కూల్‌లో

## ఘనంగా సైన్స్ ఫేర్

### విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**నార్పల మేజర్ న్యూస్:** మండలంలోని పరిధిలోని శ్రీ నేతాజీ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన అత్యాధునిక, సృజనాత్మక శాస్త్ర ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలు తమ శాస్త్ర ప్రాజెక్టులను స్వయంగా తల్లిదండ్రులకు వివరించి, శాస్త్రంపై తమ అవగాహన, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడంతో వచ్చిన తల్లిదండ్రులు ఎంతో ముచ్చటపడ్డారు. విద్యార్థులను ఉత్సాహపరిచిన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీ తేజోవంత రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన డైరెక్టర్ శ్రీ తేజోవంత రెడ్డి, సైన్స్ ఫెయిర్ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విజేతలైన



విద్యార్థులను ప్రశంసించారు. తల్లిదండ్రుల సమక్షంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆలోచనలను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని పలువురు ప్రశంసించారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రుల కోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం విశేషం.

### వైయస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో

## రాజా మోహన్ రెడ్డికి ఘన సన్మానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయం పులివెందుల లో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాజ మోహన్ రెడ్డి ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయన ను ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు కలిసి దుశ్శాలువ కప్పి, పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలు కొనియాడారు.

### ఫ్లెక్సీలు ఏర్పాటుకు పంచాయతీ అనుమతి తప్పనిసరి



**లేపాక్షి మేజర్ న్యూస్** మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సై, జి ఎస్ డబ్ల్యు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో లు పంచాయతీ కార్యదర్శితో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేటప్పుడు పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకొని విధంగా ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా పంచాయతీకి సంబంధించిన ఆస్తులపై ఎప్పటికప్పుడు నిగా ఉంచాలని వారికి సూచించారు , గ్రామాల్లో చిన్నచిన్న రహదారుల కోసం కూడా కక్షలు ఏర్పరచుకొని గొడవల కు దిగుతున్నారని వారు తెలియజేశారు , ప్రతి ఒక పంచాయతీ కార్యదర్శి గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర, జి హెచ్ డబ్ల్యు ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

### నా తండ్రికి ప్రాణభిక్ష పెట్టండి

# మహాప్రభు?

### ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్ట్... రాజన్న పాత్రికేయుడిని ఆదుకునే నాథుడు లేడా?

### కన్నీరు మున్నీరు అవుతున్న జర్నలిస్ట్ కుటుంబం





**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** నా తండ్రిని కాపాడండి మహాప్రభువు అంటూ పలు సోషల్ మాధ్యమంలో వేడుకుంటున్న జర్నలిస్ట్ రాజన్న కుటుంబ సభ్యులు. కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రాజన్న ఈనెల 21వ తేదీన ఆదివారం రాత్రి బైకు అదుపుతప్పి , చెయ్యి కాలుకు తీవ్ర గాయాల పాలు అయ్యారు. కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి జర్నలిస్ట్ రాజన్న తరలించగా , ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.అక్కడ వైద్యులు వైద్యం కోసం దాదాపు నాలుగు లక్షల నుండి 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకి తెలిపారు. జర్నలిస్ట్ రాజన్న పరిస్థితి విషమం కావడంతో, నా తండ్రిని కాపాడండి అంటూ సోషల్ మీడియా మాధ్యమంలో జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. జర్నలిస్టుల వృత్తిలో ఉండి నిరుపేద కుటుంబానికి సంబంధించిన వ్యక్తి కావడంతో, పలువు జర్నలిస్టు సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి, జర్నలిస్టు రాజన్నకు వైద్యం కొరకు చేయూతను అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. దాతలు సహాయాన్ని అందించడం కొరకు.. 6301577002, అకౌంట్ నెంబర్:34430795969.. ఈ నెంబర్లకు సంప్రదించి నిరుపేద కుటుంబానికి సంబంధించిన జర్నలిస్టు రాజన్నకు చేయూతనందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

### టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా

## కాయల అనిల్ కుమార్ యాదవ్



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు కాయల అనిల్ కుమార్ యాదవ్ నియమిస్తూ టిడిపి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కాయల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఈ రోజు టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తనను గుర్తించి పదవి ఇవ్వడం సంతోషకరమని తెలియజేశారు.తనకి పదవి కేటాయించినందుకు కృషిచేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు,టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ , టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి,బండారు రవికుమార్ మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు అందరికీ తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు.

# ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక క్రిస్మస్ వేడుకలు

### చిన్నారులకు కానుకలు పంపిణీ మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 23:** ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక క్రిస్మస్ వేడుక అని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కమల్ భూషణ్ ఆధ్వర్యంలో చిన్నారులకు క్రిస్మస్ కానుకల పంపిణీ చేశారు.కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంత క్లాజ్ వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు.చిన్నారులకు కానుకల పంపిణీ అనంతరం మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ యేసుక్రీస్తు సూచించిన శాంతి, కరుణ, దయ,,నిస్వార్థ సేవ అన్ని వర్గాలు ఆచరించాల్సిన మార్గాలని పేర్కొన్నారు.తారతమ్యాలు లేకుండా అందరినీ ఆదరించమని చెప్పిన ఏసుక్రీస్తు మాటలను పాటించడంలో భాగంగానే క్రిస్మస్ కానుకలు పంపిణీ అన్నారు.ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధించిన శాంతిమార్గంలో నడవాలి.ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సమృద్ధిని క్రిస్మస్ తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలను ఆయన తెలియచేశారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు రియాజ్,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభినందన సభకు తరలి వెళ్లిన పురం టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు ఘన స్వాగతం పలకడానికి హిందూపురం నుండి టిడిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో స్థానిక పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరుగు అభినందన సభ కు భారీ ఎత్తున టిడిపి నాయకులు, టిడిపి నాయకులు ,ఎస్సీ సెల్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్. ఎస్ .రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల గజమాలతో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### నాగవనపల్లిలో పగిలిన పైపు - తాగునీరు వృథా.



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 24:** మండల పరిధిలోని తమ్మడే పల్లి పంచాయతీ పరిధి నాగోనా పల్లి గ్రామంలోని లింగధ హళ్లికి పోవు రోడ్డులో తాగునీటి పైప్లైన్ పగిలి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తుందని ఆ గ్రామ నివాసస్థులు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రమేష్ మరియు బైరమ్మ, లక్కక్క, హనుమంతరాయ, ఈశ్వరప్ప, దొడ్డప్ప తదితరులు తెలిపారు. గత మూడు నెలలుగా తాగునీరు వృథా అవుతున్న పంచాయితీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ కాలోని వాసులు వికలాంగులు, వృద్ధులు, పాఠశాలకు వెళ్లే పిల్లలు వాపోయారు. విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో బోరు ద్వారా వచ్చిన నిరంతర వృధాగా పోతుందని, ఎత్తు ప్రదేశంలో ఉన్న ఇళ్లకు తాగునీరు అందడం లేదని ఆ కాలోని మహిళలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే పైప్ లైన్ ను మర మత్తు చేయించి తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని నాగోనపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

### వృద్ధుడిని పరామర్శించిన

## అడ్వకేట్ చంద్రచర్ల హరి



**బుక్కపట్నం మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం గశికవారిపల్లి గ్రామానికి చెందిన బోయ నరసింహులు విష్ణపురుగుకు గురైన వృద్ధుడిని జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకరాగా, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల హరి బోయ నరసింహులను పరామర్శించి. విషయం ఎస్సై త్రిలోక్ నాథ్ కు తెలపగా. వెంటనే స్పందించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేసిన ఎస్సై త్రిలోక్ నాథ్ ఎంతోమంది పేదలకు తన యొక్క సహాయ సహకారాలు అందిస్తూ అందుబాటులో ఉన్నారు. బోయ నరసింహులకి మెరుగైన వైద్యం అందడంతో కుటుంబ సభ్యులు, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది చంద్ర చర్ల హరి కృతజ్ఞతలు తెలిపారు. ఆ సమయంలో సహాయం చేసిన త్రిలోక్ నాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నిధులు సద్వినియోగం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## కూటమి నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మంజూరు చేసే నిధులు, పథకాలు ప్రభుత్వ నిర్దేశిం చిన సమయంలో గా పూర్తి చేసి సద్వినియోగం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని, లేనిచో నిధులు పథకాలు రద్దు అయ్యే ప్రమాదం ఉందని, అలాగే ప్రజా సమస్యలను నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని బుధవారం స్థానిక సచివాలయ ఆవరణలో నిర్వ హించిన ప్రశాసన్ గావోంకి ఓర్ కార్య క్రమంలో కూటమి నాయకులు, అధికా రులకు సూచించారు . రైతాంగ అభివృద్ధి ఆర్థిక భరోసా కల్పించడానికి, పండ్ల తోటల పెంపకం, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా మండలానికి 69 గోకులం షెడ్లు, పండ్ల తోటల పెంప కానికి 49 యూనిట్లు మంజూరు చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికి వాటిని పూర్తి చేయ లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో చేసిన కాలయాపన ద్వారా సమయం ముగిసి పోయిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పది నెలలు గడచి పోయాయని ఇక కేవలం రెండు నెలల వ్యవధి మాత్రమే మిగిలి ఉందన్నారు. సకాలంలో వాటిని పూర్తి చేయకపోయినా నిధులు పథకాలు వెనుకకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. తద్వారా పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నకరువు సీమలో పండ్ల తోటలు పెంపకం ద్వారా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోయే ప్రమాదం ఉందన్నా రు. పండ్ల తోటల పెంపకం ద్వారా లబ్ధి దారు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం ఉండగా రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో రెండు సంవత్సరాలు అందాల్సిన ప్రయో జనాలు అందరిని పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండ్ల తోటల పెంపకం, గోకుల షెడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోకుల షెడ్ల నిర్మాణం కోసం రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న నేటికి వాటిని లబ్ది దారులకు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. మండల కేంద్రంలో చేపట్టిన మురుగు కాలువల నిర్మాణం కారణంగా మురుగు నీరు చెరువులోకి




ప్రవేశించడం ద్వారా సాగు తాగునీరు కలుషితమై రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది అన్నారు. మురుగు నీటిని చెరువులోకి కాకుండా వేరే చోటికి తరలిం చేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలో చేపట్టిన నూతన కాలువల నిర్మాణం కారణంగా పంచాయ తీకి సంబంధించిన నీటి సరఫరా పైపులు పెద్ద ఎత్తున దెబ్బతినడం వలన నీటి సరఫరాలో అవాంత రాలు ఏర్పడుతున్నాయని, కాలువల నిర్మాణం గురించి ముందస్తు సమా చారం ఇవ్వకపోవ డంతో ప్రధాన తాగునీటి పైపులైన్లు దెబ్బతింటున్నాయని, ఇవి విజయాన్ని సంబంధిత అధికా రులు దృష్టికి తీసుకొని వెళ్ళగా గతంలో పంచాయతీ వారు తమ నుండి ఎటువంటి అనుమతులు పొందక పైప్ లైన్లు ఏర్పాటు చేశారంటూ నిర్లక్ష్యంగా సమా ధానం ఇస్తున్నారని సమావేశంలో తెలిపారు. ప్రజా సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కా రానికి గతంలో పలుసార్లు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గ్రామసభలు దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోతుందని వారు ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించేలా, గ్రామసభలు నిర్వ హించాలని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలు ప్రభుత్వ నిర్దేశిత సమయం లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని సూచిం చారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నాటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజల వద్దకే పాలన కార్యక్రమం నేడు ప్రశాసన్ ఘోంకి వోర్ అని కూటమి నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రా యుడు, ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మంజుల, ఎంఈఓ రమణప్ప, వివిధ శాఖల అధి కారులు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలుగుదేశం పార్టీ కస్టర్



ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నీటి ఊట కారణంగా మీరు నిలువ ఉండి విద్యార్థులురాకపోకలకు, క్రీడలకుఇబ్బందిగా మారిందని, బురద కారణంగా పలువురు విద్యార్థులు జారిపడి ప్రమాదాలకు గురి అయ్యారని, నీటి నిల్వ కారణంగా దోమలు, దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తీయగా ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మంజులా దేవి, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, సంబంధిత అధికారు లతో కలిసి పాఠశాల ఆవరణ పరిశీలించడం జరిగిందన్నారు. మురుగునీరు తొలగించడానికి, ఆవరణలో ఏర్పడ్డ గోతులు తీర్చడానికి చర్యలు చేపట్టాలని, మీరు నిలవడకుండా తరలించడానికి మ్యాజిక్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సత్వర మే స్పందించిన అధికారులకు, నాయ కులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడికి సన్మానం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్ల మెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అనంతపురంలో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజ నేయులు, నియోజక వర్గ



ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, రామాంజనేయులు, డబురువారిపల్లి స్టోర్ డీలర్ సురేంద్ర తదితరులు కలిసి పూలమాలలు వేసి, దృశ్యాలువ కప్పి సన్మానించారు. సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే రాజుకు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లా ఇమినేషన్ అధికారి రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిఆకస్మిక పరిశీలన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెడ్డిపల్లి పీహెచ్సీ వైద్య ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా ఇమ్యునేజేషన్ అధికారి సురేష్ బాబు బుధవారం ఆకస్మి కంగా తనిఖీ తనిఖీ చేసి రికార్డులు పరిశీ లించారు. ఈ సందర్భంగానే ఆసుపత్రిలో పి హెచ్ సి



వ్యాక్సిన్, కాన్పుల గదిని వార్డు ను మందుల స్టోర్ రూమును పరిశీలించడం జరిగింది. ప్రజలకు రోగులకు ఇటువంటి ఇబ్బందు లకు కలవకుండా ఆస్పత్రిలో వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ దీప్తి సిహెచ్ఓ వన్నప్ప, రామాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర,యూనివర్సిటీ సూపర్వైజర్ ఎస్ ఎం భాష ,వైద్య సిబ్బంది నారాయణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అనుసంధాన నోబుల్ టీచర్స్ శాఖ ఏర్పాటు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అనుసంధాన నోబుల్ టీచర్స్ శాఖ నూతన కమిటీని బుధవారం నల్లమాడ మండల




కేంద్రంలో అత్యవసర సమావేశం రాష్ట్ర నాయకుడు శ్రీనివా సరాజు అధ్యక్షతన నిర్వహించి, కమిటీని ఎంపిక చేసినట్లు నాయకులు తెలి పారు. ఈ సందర్భంగా నే జిల్లా ప్రెసిడెంట్ శివశంకర్ కార్యదర్శిగా ఇర్షాద్ ఆర్థిక కార్య దర్శిగా ఎల్వి రమణ, గౌరవ అధ్యక్షులుగా రమావత్ చాంప్ల నాయక్, కే లక్ష్మన్న గౌరవ సలహా దారుగా ఆర్. రమేష్ నాయక్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు . తమపై ఎంతో నమ్మకంతో కమిటీ ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలి

## -ఎంపీడీవో రామ్ కుమార్

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 26వ తేదీన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో రామ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రత్యేక గ్రామసభలకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయ తీరాజ్ సిబ్బంది తప్పనిసరిగా హాజరై గ్రామ ప్రజలు, కార్మికులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.గ్రామ సభల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్, గ్యారెంటీ రోజ్‌గార్ గా మార్పు చేసిన మార్పులపై గ్రామస్తులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఎంపీడీవో రామ్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందిం చడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దేశ సంపదను కొల్ల కొట్టడం.. దోపిడిదారులకు కాపలా కాస్తున్న మోదీ

## రాజ్యాంగ విచ్ఛిన్నానికి కేంద్రం కుట్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** రాజ్యాంగ విచ్ఛిన్నానికి కేంద్రం కుట్ర పన్నుతోందని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ఎన్జీవో హోమ్ లో ఏర్పాటు చేసిన సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శ్రమజీవుల సమ రాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకొని 101లో అడుగు పెడుతున్నా మన్నారు. బ్రిటీష్ వలస పాలనను పూర్తిగా తిరస్కరించాలని దేశ ప్రజల అభి ప్రాయాలను ప్రతిబిం బించే రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు కోసం దేశం నలు మూలల నుంచి అంకితభావం గల కమ్యూనిస్టులంతా సమీకృతులై సీపీఐ స్థాపించారని తెలిపారు. స్వాతంత్ర పోరాటం లో ఏమాత్రం పాత్రలేని పార్టీలు నేడు అధి కారాన్ని కైవసం చేసుకుని దేశ రాజకీ య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నా యని తెలిపారు.దేశ సంపదను కొల్ల కొట్టడం..దోపిడిదారులకు కాపలా కాయడం ధ్యేయంగా మోదీ పాలన సాగుతుం దన్నారు. దేశంలో మతవాద శక్తులు రోజురోజుకు తమ ప్రభావాన్నిపెంచుకుంటూ లౌకిక ప్రజాస్వా మ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నా యన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దున్నేవాడిదే భూమి అంటూ వీధి పోరాటం నుండి పార్లమెంట్ వరకు




పోరాటాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కు తుందన్నారు. మణి పూర్ లో మహిళలను వ్యవస్థ చేసి హింసకు గురి చేసిన ప్రధాని మోదీ నోరుండి మాట్లా డలేదని నిలదీశారు. కేంద్రంలో మోదీ వికసిద్భారత్ అంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారే తప్ప ఎక్కడ పురోగతి సాధించింది లేదని, కార్మికుల పని 8 గంటల దినాలను కోసం సీపీఐ అనేక పోరాటాలతో సాధ్య మైందని, ఏ సీఎంమో, ఏపీఎంమో ఇచ్చిందది కాదని నిలదీశారు. 18 సంవత్సరాలు నిండిన అందరికి ఓటు హక్కు కల్పన కోసం సీపీఐ విశేష కృషి చేసింద న్నారు. మోదీ 12 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమాన, బ్యాంకులు ఎల్ఐసి వంటి వాటిని అమ్మకానికి పెట్టిశీదే సాధించింది శున్య మన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను (పి పి పి) విధానంతో ప్రైవేటీకరణ చేయ దాన్ని ఆయన ఖండించారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే శత వసంత వేడు కలకు ఐదు లక్షల మందితో ఖమ్మంలో కదం తొక్కుదామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్,రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమ య్య యాదవ్, కాటమయ్య, జింక చలపతి ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీ దొంగ అరెస్ట్

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మూడు రోజుల క్రితం ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ వద్ద పార్కింగ్ చేసిన పఠాన్ రఫిక్ ద్విచక్ర వాహనమైన హోండా షైన్ చోరీకి గురైందని, బాధితు డిచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా కదిరి పట్టణ సమీపంలోని కుమ్మరోళ్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ బాబును కుటాగుల రైల్వే గేట్ వద్ద



బుధవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి వెల్లడించారు. సదరు ముద్దాయి నుంచి 7 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఇందులో అనంతపురం టీవీ టవర్ వద్ద రెండు వాహనాలు, కదిరి లో ఐదు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు పోలీస్ స్టేషన్లో ఎక్కడ కేసులు రిజిస్టర్ కాలేదని, కదిరి ఆర్డీవో ద్వారా వాటి వివరాలు సేకరించి సంబంధిత యజమానులకు తెలియజేస్తామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

# సమస్యల పరిష్కారంపై అలుపెరుగని పోరాటాలు చేసి చిరస్మరణీయ విజయాలు సాధించాం

## సీపీఐ జిల్లా కార్యదర్శి. ఎం. వేమయ్య యాదవ్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పేదలు,బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారంపై అలు పెరుగని పోరాటాలు చేసి చిరస్మరణీయ విజయాలు సాధించామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో ఏర్పాటు చేసిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు అందించ కుండా స్వంత జిల్లా కుప్పానికి నీరు తీసు కెళ్లడం అన్యాయమన్నారు. జిల్లాలో రెండు లక్షల 60 వేల ఎకరాలకు నీరు అందించే ఆస్కారం ఉన్న ఇవేమి తనకు పట్టనట్లు వ్యవహరిం చడం సరికాదన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటు సమయంలో జిల్లాకు మంచి జరుగుతుందని ఆశించామని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర ప్రాంతాల వ్యక్తులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడాన్ని ఖండించారు. ఎన్ పి కుంట ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టులో స్థానికులకు అనువం లేదన్న సాకుతో ఇత రులకు ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లాలో 12 ప్రజా సంఘాల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలో 2750 పైచిలుకు సభ్యత్వాలు పూర్తి చేశామని, భవిష్యత్తు లో లక్ష సభ్యత్వాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, డి జగదీష్ రామ చంద్రయ్య, కాట మయ్య, జింక చలపతి, సురేంద్ర చౌదరి, బెల్లశీ మహదేవ్, కదిరప్ప మధు నాయక్, ముసుగు మధు పెద్ద ఎత్తున ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 19 వ సామాజిక తనిఖీ ప్రారంభం

### ఎంపీడీవో రామారావు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 24:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 19 వ సామాజిక తనిఖీ ప్రారంభం అయినాయని స్థానిక ఎంపీడీవో రామారావు మరియు ఏపీవో శివన్న తెలిపారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండలంలో మొత్తం పనుల సంఖ్య 805 ఈ పనులకు గాను ఖర్చు 7.11 కోట్లు, ఉపాధి హామీ శ్రామికుల వేతనం 5.29 కోట్లు, పనులకు గాను మెటీరియల్ ఖర్చు 1.89 కోట్లు ఖర్చులపై 19వ సామాజిక తనిఖీ చేయుట అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో పనుల పరిశీలన మరియు వేతన పరిశీలన ప్రక్రియ ప్రారంభమైనట్లు మండల పరిషత్ ఎంపీడీవో రామారావు తెలిపారు. సామాజిక తనిఖీ చేయు కార్యక్రమంలో ఉపాధి హామీ లబ్ధి పొందిన అర్టికల్చర్ రైతులు గాని ఉపాధి హామీ శ్రామికులు తదితరులు సహకరించాలని వారు సూచించారు.

# చేపల చెరువు బహిరంగ వేలం

**తనకల్లు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలో వద్ద గల చెరువులో 202526 సంవత్స రానికి చేపలు పెంచి విక్రయించుటకుగాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలం తనకల్లు గ్రామ పంచాయతీ కార్యా లయం ముందు నిర్వహించబడుతుందని, ఆసక్తి కలిగిన మత్స్యకారులు, కాంట్రాక్టర్లు నిర్ణీత సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. వేలానికి సంబంధిం చిన నిబంధనలు ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం అమలు చేయబడతాయని తెలిపారు.

# సాదాసీదాగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన బుధవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశం సాదసీదాగా ముగిసింది. అలాగే 2025-26 వార్షిక సంవత్సరానికి సవరించిన అంచనా బడ్జెట్ రూ. 19.45 కోట్లు ప్రారంభ విలువ కాగా, జమలు, ఖర్చులు పోను రూ.11.64 కోట్లు మిగులు చూపించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాల్లో ప్రారంభ విలువ రూ.11.64 కోట్లు కాగా, మిగులు రూ.1.10 కోట్లు మిగులు చూపించారు. అనంతరం 15 అంశాలతో కూడిన అజెండాను మున్సిపల్ సాధారణ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా జీరో అవర్ లో సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. 28వ వార్డులో పైపులైను డ్యామేజి అయిందని, తద్వారా నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడతారని, ముందస్తుగా మరమ్మత్తులు చేయాలని పలు సమావేశాల్లో అధికారులను అడుగుతున్నప్పటికి స్పందన లేదని, ప్రజలు కలుషిత నీరు తాగి, రోగాల బారిన పడితే గాని స్పందించరా? అంటూ కౌన్సిలర్ గోవిందరాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన కమీషనర్ మా ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఇళ్ల నిర్మాణంలో భాగంగా గతంలో బేస్మెంట్ వేసుకున్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ అధికారులు చెబుతున్నారని ప్రజలు అడుగుతున్నారు. ఇది ఎంతవరకు నిజమని అడిగారు. గత ఇందిరమ్మ పథకంలో బేస్మెంట్ వేసుకుని, బేస్ మెంట్ బిల్లు పొంది, నిలుపుదల చేసిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోమని చెప్పినట్లు హౌసింగ్ ఏఈ చైతన్య సమాధానం ఇచ్చారు. ఖాళీ స్థలం కనబడితే ఆక్రమించడానికి కొంతమంది పోటీపడుతున్నారని తద్వారా ఇళ్లు కట్టుకోకుండా ఉన్న నిజమైన లబ్దిదారులు తమ స్థలం ఎవరు కబ్జా చేస్తారోనని భయపడే స్థితిని కల్పిస్తున్నారని గోవిందరాజులు ఆరోపించారు. గ్రేడ్ 1 మున్సిపాల్టీ అయిన తరువాత జమలు, ఖర్చులు పెగుతాయనుకుంటే ఇంకా తగ్గినట్లు చూపారని 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ ప్రశ్నించారు. కణేకల్లు రోడ్డు నుండి భంభం స్వామి రోడ్డులో సుమారు 200 మీటర్లు డ్రైనేజీ వేయాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ కోసం ధరఖాస్తు చేస్తే, అన్నీ కరెక్ట్ గా ఉన్నాయని టౌన్ ప్లానింగ్ అధికారి చెప్పినా, కోతిగుట్టలో ఉన్న 9వ సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ నేను చేయనని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. ఇళ్లు కట్టుకున్న వారికి మాత్రమే ఇంటి పట్టాలు ఇవ్వాలని, కట్టుకోని వారికి పట్టాలు ఇస్తే, వాటిని అమ్ముకుని, తిరిగి కొత్త లేఅవుట్లలో స్థలాలు అడుగుతారని, అంతే కాకుండా ఇళ్లు ఉన్నవారే ఇళు కట్టుకుంటున్నారని, దీనిని కట్టడి చేయాలని 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ పొరాళు సురేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూకాల్లో మోసాలను అరికట్టండి సారూ..

### – లీగల్ మెట్రాలజీ అధికారిని కోరిన విద్యార్థినులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్;** పట్టణంలోని మధు టాకీస్ ఏరియాలో ఉన్నాము. మేము రేషన్ కోసం చౌకదాన్యపు డిపోకు వెళితే 30 కిలోల బియ్యానికి మూడు డబ్బాలు పెట్టి తూకం వేస్తున్నారు. దీంతో మాకు మూడు నుండి 5 కేజీల వరకు బియ్యం తక్కువ వస్తున్నాయి. అరకిలో చక్కెరకు రూ.20 లు తీసుకుంటున్నారు. కూలీ పనులు చేసుకుని బతుకీడ్చే మాబోటి వారిని అలా మోసం చేస్తే ఎలా సారూ... మీరైనా తూకాల్లో మోసాలను అరికట్టండి సారూ.. అంటూ ఓ విద్యార్థిని లీగల్ మెట్రాలజీ అధికారి శంకర్ ను వేడుకోవడం కలచివేసింది." జాతీయ వినియోగదారుల సేవలో... లీగల్ మెట్రాలజీ శాఖ" కార్యక్రమంలో భాగంగా లీగల్ మెట్రాలజీ సీఐ వై.జి. శంకర్ స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తూకపు రాళ్లు, త్రాసుల్లో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పిస్తుండగా ముగ్గురు బాలికలు జరుగుతున్న మోసాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో ఆయన చౌకధాన్యపు డిపోలను తప్పకుండా తనిఖీలు చేసి, తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వినియోగదారుల అధ్యక్షులు , రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఆధ్యాపక బృందం , విద్యార్థులు మరియు లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేకమంటూ ప్రచారం



కదిరి టౌన్, మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక ప్రచారం ఓట్ చోరీ అంటూ చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో చేసిన అద్భుత ప్రసంగం శ్రీ సత్య సాయి జిల్లా కదిరి లో శ్రీ ఓబులేష్ డిఫెన్స్ అకాడమీ లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి నేతృత్వంలో పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజనేయులు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరినాయక్, అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి, కరస్పాండెంట్ ఓబులేష్ దాదాపుగా 200 ఆర్మీ ట్రైనింగ్ పి జి విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీరాష్ట్రాలలో ఓట్ చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు.

# ఉషోదయ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### – ఆకట్టుకున్న పిల్లల వేషధారణలు



**ధర్మవరటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందుగల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు ఒకరోజు ముందుగా బుధవారం చిన్నారులతో ఘనంగా నిర్వహించారు. ఉషోదయ పాఠశాల కరెస్పాండెంట్ ఎస్. చాంద్ భాషా ఆధ్వర్యంలో ఈ వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులకు వివిధ వేషదారుల్లో వేయించి యేసు.ప్రభు యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. చాంద్ భాషా మాట్లాడుతూ చిన్నారులకు క్రిష్టమస్ తాత అంటే ఇష్టం అన్నారు. అందుకే పాఠశాలలో ప్రతీయేటా క్రమం తప్పకుండా ఏసుప్రభు ఆరోగ్యంగా కొలిచే క్రిస్మస్ పండుగను నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల హెడమాస్టర్ పి. నాగ భూషణం అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు హల్కూరు కాంతరాజు జన్మదిన వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 24:** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు మరియు హలుకూరు కాంతరాజు శ్రేయోభిలాషులకు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలుపుతూ నేడు మధ్యాహ్నం 12-00 గంటలకు అమరాపురం పట్టణంలో రిషిక డాబా నియర్ తాసిల్దార్ ఆఫీస్ మడకశిర రోడ్డు, నందు ప్రియతమ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి అమరాపురం మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

### ఎద్దులవారిపల్లి నూతన బోరు బావులు

# సమృద్ధిగా నీరు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా నల్లమాడ పంచాయతీలోని ఎద్దులవాండ్లపల్లి తండాలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ రమావత్ భారతి చాంప్లనాయక్ దృష్టికి గ్రామస్తులు తీసుకురావడంతో స్పందించి నేడు బుధవారం నూతన బోరు బావిని ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టి బోరు వేయడంతో సమృద్ధిగా నూతన బోరుబావిలో నీళ్లు పడడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో అడిగిన వెంటనే స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి రూ. 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో సర్పంచ్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే నీటి సమస్య తీర్చిన సర్పంచ్ కు అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చింతచెట్లను కూల్చి ..
# మొక్కలకు మట్టిని తరలించి

– ఇది మున్సిపాల్టీలోని గుత్తేదారుల పనితీరు

– పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్** రాయదుర్గం పట్టణంలో సుందరీకరణ పనుల్లో భాగంగా ప్రధాన రహదారి లో ఉన్న డివైడర్ల లో ఉన్న మొక్కలను తొలగించి, పాత మట్టిని తీసి కొత్త మట్టి వేయడంతో పాటు మొక్కలు నాటడానికి రూ.7.50 లక్షలతో గుత్తేదారుకు పనులు అప్పగించారు. ఈ డివైడర్లలోకి మట్టిని నింపే క్రమంలో గుత్తేదారు గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో సర్వే నెంబర్ 10 లో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన చింతుతోపు లో జేసీబీలతో రాత్రి పూట తవ్వకాలకు పూనుకున్నారు. ఆ మట్టిని రాత్రివేళ ట్రాక్టర్లతో తరలించి డివైడర్లకు నింపుతున్నారు. ఈ డివైడర్లలో మొక్కలు పెంచడం కోసం కొన్నేళ్ల పాటు శ్రమించి, సంరక్షించగా ఏపుగా పెరిగిన చెట్లను కూల్చే యత్నం చేయడం ఎంతవరకు సమంజసమో గుత్తేదారులతో పాటు అధికారులు ఆలోచించాలని పూలకుంట గ్రామానికి చెందిన ప్రజలు, రైతులు పేర్కొంటున్నారు. మొక్కల పెంపకం చేపట్టడం మంచి నిర్ణయమే .. అయితే ఎన్నో ఏళ్లుగా పెరిగిన చెట్లను పడగొట్టి, మొక్కల పెంపకం కోసం మట్టిని తరలించడం భావ్యమా? అని ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతి తో మట్టిని తరలించడానికి వీలుగా ఉన్న రెవెన్యూ భూముల్లో తవ్వుకోవాలి లేదంటే బీడు భూముల రైతులను అడిగి లేదంటే మట్టి తవ్వకాల కోసం భూమిని కొనుగోలు చేసి ఆ భూమిలో కూడా తవ్వకాలు జరుపడానికి రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంది. అలాంటిది ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దేవాదాయ శాఖ కు సంబందించిన చింత తోపు నుండి మట్టిని ఎలా తరలిస్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా మట్టిని తరలిస్తున్న వైనం పై దేవాదాయ శాఖ ఈఓ నరసింహారెడ్డిని వివరణ కోరగా ... మట్టి తరలించడానికి మాతో ఎవరూ అనుమతులు తీసుకోలేదని, అక్రమంగా మట్టి తరలిస్తే అడ్డుకుంటామని, అవసరమైతే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు.

## ముస్లిం సమైక్య వేదిక
## జిల్లా ఉపాధ్యక్షుడిగా కుళ్ళాయప్ప



**పుట్టపర్తి.మేజర్ న్యూస్:-** ముస్లిం సమైక్య వేదిక శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా కుళ్ళయప్పను నియమించారు. ఈ సందర్భంగా కుళ్ళాయప్ప మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు తాను ముస్లిం మైనార్టీల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ముస్లిం హక్కులను కాపాడుకుంటూ ఇతర వర్గాల వారికి అండగా నిలుస్తూ నాకు ఇచ్చిన ఈ పదవి గౌరవం పెంచుతామన్నారు. ఈ అవకాశం కల్పించిన ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, మహిళా గౌరవ అధ్యక్షులు మక్బూల్ జాన్, ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి నజీర్ భాషా,ముఖ్యంగా రాష్ట్ర నాయకుడు షామీర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మడకశిరలో తెదేపా నూతన
## జిల్లా అధ్యక్షునికి ఘన స్వాగతం



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 24:** నియోజకవర్గంలో మడకశిర పట్టణం నందు నూతన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మొట్టమొదటిసారిగా నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు వస్తున్న సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారని అమరాపురం మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మరియు తోటి నాయకులు నియోజకవర్గ టిఎన్టియుసి కార్యవర్గ సభ్యులు రామ్మూర్తి, మంజునాథ్, వలస పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బిఎస్ నాగరాజు తెలిపారు. నూతన బాధ్యతలు జిల్లా అధ్యక్షునిగా తీసుకున్న అత్యంత సన్నిహితులు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు మా అమరాపురం మండలం ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ నాయకుల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## క్రీస్తు మార్గం.. శాంతి సందేశం

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి
### ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంత



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కరుణ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. విశ్వమానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. క్రీస్తు జననం శాంతికి సంకేతమని.. తన జీవితం, మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలియజేశారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని.. ఏసు క్రీస్తు బోధనలు మనల్ని సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. ఏసుప్రభువు జన్మదినం సర్వ మానవాళికి పవిత్రదినం అని పేర్కొంటూ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## జిల్లా టిడిపి నూతన అధ్యక్షుడు
## ఎమ్మెస్ రాజుకి ఘన సన్మానం

**హిందూపురం మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఎంపికైన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హిందూపురం ప్రాంత దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హిందూపురం టౌన్, రూరల్, లేపాక్షి ,చిలమత్తూరు మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ అక్కడనుండి మడకశిర చేరుకొని జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజుకు గజమాలతో సన్మానించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దళితుల ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నాయకులు జయ సింహా, సుమో సీనా,జి ఎన్ నరసింహులు , మోద శివ ,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా ముత్తుకూరు బీబీ

– ఎంపికపై పలువురు హర్షం



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ధర్మవరం పట్టణానికి చెందిన సీనియర్ నాయకురాలు ముత్తుకూరు బీబీ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ నుంచి ఆదేశాలు అందాయి. ముత్తుకూరు బీబీ ప్రస్తుతం ధర్మవరం పట్టణ మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ముత్తుకూరు బీబీ తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కూటమిలో భాగంగా ఎమ్మెల్యే సీటు బిజెపికి కేటాయించినప్పటికీ ముత్తుకూరు బిబి బిజెపి తరపున పోటీ చేసిన సత్య కుమార్ యాదవ్ వజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన ముత్తుకూరు బీబీ మాట్లాడుతూ కష్టానికి తగ్గ ఫలితం తెలుగుదేశం పార్టీ తనకు ఇచ్చిందన్నారు. తన పట్ల ఎంతో నమ్మకంతో ఈ కీలక పదవిని ఇచ్చినందుకు ధర్మారం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా టిడిపి అధ్యక్షులు మడకశిరి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నేతాజీ హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్
## విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



**నార్పల మేజర్ న్యూస్** మండలంలోని పరిధిలోని శ్రీ నేతాజీ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన అత్యాధునిక, సృజనాత్మక శాస్త్ర ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.పిల్లలు తమ శాస్త్ర ప్రాజెక్టులను స్వయంగా తల్లిదండ్రులకు వివరించి, శాస్త్రంపై తమ అవగాహన, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడంతో వచ్చిన తల్లిదండ్రులు ఎంతో ముచ్చటపడ్డారు. విద్యార్థులను ఉత్సాహపరిచిన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీ తేజోవంత రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన డైరెక్టర్ శ్రీ తేజోవంత రెడ్డి, సైన్స్ ఫెయిర్ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విజేతలైన విద్యార్థులను ప్రశంసించారు.తల్లిదండ్రుల సమక్షంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆలోచనలను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని పలువురు ప్రశంసించారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రుల కోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం విశేషం.

## గుడిబండ పంచాయితీ కార్యదర్శుని నియమించండి




**గుడిబండ మేజర్ న్యూస్:-**గుడిబండ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ప్రమోషన్ పైన అగిలి మండలానికి పోవడంతో గుడిబండ పంచాయతీ కార్యదర్శి ఖాళీ ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నరు ప్రజా సమస్య లను పంచాయతీ కార్యాలయానికి వచ్చి పంచాయతీ కార్యదర్శి లేని లోటుతో సమస్య సాలు కాక నిరుస్తాహం పడుతున్నారు దీనిపై అధికారులు చర్యలు తీసుకొని గుడిబండ రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి నియమించాలని ప్రజలు కోరారు.

## స్మశాన వాటిక దారి, స్థల పరిశీలన



**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** మండల కేంద్రం లో మోరసన పల్లి గ్రామ స్మశాన వాటికకు సంబంధించిన దారి మరియు స్థల అంశాలను అధికారులు, టీడీపీ నాయకులు కలిసి పరిశీలించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ఏర్పడుతున్న ఇబ్బందులు, స్థల సరిహద్దులు, పరిశీలన చేపట్టారు.ఈ పరిశీలన కార్యక్రమంలో టీడీపీ బీసీ మండల అధ్యక్షులు అంజి , డిప్యూటీ తహసీల్దార్ జగన్నథం, వీఆర్ఓ రామాంజనేయులు, సర్వేయర్ గణేష్లతో పాటు గ్రామస్తులు క్రిష్టప్ప, నంజుండప్ప, నరసప్ప, వేమనారాయణ పాల్గొన్నారు.ఈ పరిశీలన అనంతరం స్మశాన వాటిక దారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, సర్వే నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థులు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కోరారు.





# వాజపేయి విగ్రహావిష్కరణ ఏర్పాట్ల పరిశీలన



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** విజయవాడ నగరంలోని వెంకటయ్యపాలెంలో ఏర్పాటు చేస్తున్న భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి సభా ప్రాంగణ ఏర్పాట్లను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి టూర్ కోఆర్డినేటర్ శ్రీ మంతెన సత్యనారాయణ రాజు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ సంధి రెడ్డి శ్రీనివాస్ గారు, శ్రీ రమేష్ నాయుడు గారు, శ్రీ పాతూరి నాగభూషణం గారు, శ్రీ వల్లూరు జయప్రకాశ్ నారాయణ గారు, గుంటూరు జిల్లా అధ్యక్షులు దేవానంద్ గారు, శ్రీ సురేందర్ రెడ్డి గారు, మిట్ట వంశీ గారు, శ్రీ సూర్యనారాయణ రాజు గారు తదితరులు మరియు బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో పాటు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భద్రత, వేదిక ఏర్పాటు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే వాజపేయి గారి సేవలను స్మరించుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంటుందని వారు పేర్కొన్నారు.



### రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అనంతపురము జిల్లా

# విద్యార్థుల విజయఢంకా..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విజయవాడ లో నిర్వహించబడిన రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో అనంతపురం జిల్లా విద్యార్థులు విజయఢంకా మోగించారు. జిల్లా స్థాయి నుంచి 11 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనగా, వాటిలో 4 ప్రాజెక్టులు దక్షిణ భారత స్థాయికి.. ఒక ప్రాజెక్టు నేరుగా జాతీయ స్థాయికి అర్హత సాధించాయి. సుహాసిని, జిల్లా పరిషత్ హై స్కూల్ కోనప్పుల పాడు, సాత్విక్, జిల్లా పరిషత్ హై స్కూల్ కోనాపురం, ప్రవల్లిక నవాజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ హనకనహల్. చంద్రశేఖర్ ఉరవకొండ వారు దక్షిణ భారత స్థాయికి ఎంపిక కాగా.. ప్రవల్లిక నవాజ్ లు నేరుగా జాతీయ స్థాయికి కూడా అర్హత సాధించారు.విజేతలకు అభినందనలు తెలియచేస్తూ... జాతీయ స్థాయిలో సైతం ఘన విజయాన్ని ఆకాంక్షిస్తూ.. ఈ అద్భుత విజయంలో భాగస్వాములైన మార్గ దర్శక ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు అభినందనలు తెలిపారు.

### పరీక్ష పై చర్చ ఒక నిమిషం, ఒక ప్రశ్న, ఒక క్లిక్ తో

# ప్రధానిని కలిసే సువర్ణ అవకాశం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో ఉపాధ్యాయులలో పరీక్షల పట్ల భయం, ఒత్తిడి పోగొట్టడమే ఈ పరీక్ష పే చర్చ యొక్క ముఖ్య ఉద్దేశమనీ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశ ప్రధానితో ఢిల్లీ వెళ్ళి ప్రత్యక్షంగా పాల్గొనే సువర్ణ అవకాశం ఉంటుందని, డిసెంబర్ నెల 6వ తేదీ నుండి జనవరి నెల 11వ తేదీ వరకు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు లింకు ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకొని ఈ బృహత్తరమైన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పరీక్ష పే చర్చ గురించి జిల్లాలోని మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు, ఇతర హెడ్మాస్టర్లు తమ పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా రిజిస్ట్రేషన్ లో పాల్గొనేటట్లు కృషి చేయాలని ఉమ్మడి జిల్లా తరపున ఒక లక్ష 50 వేల మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్టు చేయుటకు జిల్లాలో రిజిస్ట్రేషన్ సంఖ్య పెంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత లైఫ్ స్కిల్స్, పరీక్షలు అంటే భయము ఒత్తిడి, కెరీర్ గైడెన్స్, ఇతర అంశాల పట్ల ప్రధానిని 500 అక్షరాలకు మించకుండా ఒక ప్రశ్న అడిగే అవకాశం ఉంటుంది. దీనిని అందరు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని డిఈఓ కోరారు.

## తెదేపా జిల్లా ఉపాధ్యక్షులుగా కే యన్ ఎం రత్నమ్మకు అవకాశం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేఎన్ఎం రత్నమ్మ కె నరసింహామూర్తి లకు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడంపై స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకుడు దేవగానపల్లి మంజునాథ్ కలిసి ప్రత్యేక అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మనుగడకు రథసారతులుగా మండలంలో సాగుతున్న మాజీ జడ్పిటిసి కే నరసింహామూర్తి సతీమణి కేఎన్ఎమ్ రత్నమ్మకు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడంపై వారు రత్నమ్మ మరియు కే నరసింహామూర్తిలకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ మన మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ఈ అవకాశం కల్పించడంపై మండల ప్రజానీకం యావత్తు పార్టీ సేవకు తగిన చర్యలు జవాబు తరంగా పనిచేసి పార్టీకి సేవ చేయడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. అలానే కేఎన్ఎమ్ కుమారులు శివకుమార్ యాదవ్ మరియు సురేష్ యాదవులు తల్లిదండ్రులకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన గౌరవం ఎల్లప్పుడూ తమదైన శైలిలో సేవ చేయడానికి నిరంతరం కృషి చేస్తామని తెలపడం అర్శించదగ్గ విషయమని దేవగానపల్లి మంజునాథ్ సత్కరించిన సందర్భంగా తెలియజేశారు.